
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం , 03 మే 2024




## తాండ్ర వినోద్ రోడ్ షోకు పాత పాల్వంచలో ఘన స్వాగతం



3 లో..



# పార్కింగ్ పరేషాన్

-రెంట్ ఫుల్లు - సెల్లార్ నిల్..!
-మల్టీ స్పెషాలిటీ- నో పార్కింగ్ ఫెసిలిటీ...!
-పార్కింగ్ సదుపాయం లేని బహుళ అంతస్తులు ...!

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రత్యేక జిల్లాగా ఏర్పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ ట్రాఫిక్ విషయంలో మాత్రం కొంత అసంతృప్తి ఉందని మాత్రం చెప్పాల్సిదే. సకల సౌకర్యాలతో అందంగా కాంప్లెక్స్ లు కడుతున్నారు. లిఫ్ట్ తో సహా అన్ని అంగులు ఉంటాయి కానీ పార్కింగ్ కి మాత్రం ప్లేస్ ఉండదు. ప్రస్తుతం అపార్ట్మెంట్లో తప్ప కమర్షియల్ బిల్డింగ్ లో మాత్రం పార్కింగ్ ఉండట్లేదని చెప్పవచ్చు .

2 లో..

## ఈ చేరికలు కాంగ్రెస్‌ని గట్టెక్కిస్తాయా..

- అలిగిన బీసిలు కమ్మ సామాజిక వర్గాన్ని ఆకట్టుకుంటారా
- ఎన్నికల గడువు వారం రోజుల ముందు చేరికల జాతరేందీ
- ఇలాంటి చేరికలు బిఆర్ఎస్‌ను నట్టేటా ముంచాయి
- ముగ్గురు మంత్రుల మంత్రాంగం ఫలిస్తుందా



2 లో..

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - ఎన్నికలేవైనప్పటికి అధికారంలో ఉన్న పార్టీ వైపు చోట మోట నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు సైతం భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతుండటంతో ఆ చేరికలు కాంగ్రెస్ అభ్యర్థులను గట్టెకిస్తాయా... అన్న అనుమానాలతో పాటు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో కొనసాగినన్ని రోజులు కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పదేళ్ళపాటు జెండా మోసి తామే నిజమైన కాంగ్రెస్ వాదులమని చెప్పకొని తిరిగిన పాత కాంగ్రెస్ నాయకులకు ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీలో చేరికలను చూసి అవాక్కవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని తిరిగిన అసలైన కాంగ్రెస్ వాదులకు ఈ చేరికలు మింగుడు పడటం లేదు.

## ఊకంటి గోపాల్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



4 లో..

# అర్ధరాత్రి ఆపేదెవరు....అడిగేదెవరు?

- తాలిపేరు నుండి అక్రమ ఇసుక తోలకాలు
- కమిషన్లు దండుకుంటున్న బ్రోకర్లు
- నిద్రమత్తులో అధికారులు

4 లో..



చర్ల, సూర్య (మేజర్ న్యూస్) -చర్ల మండలంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్లతో  ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. హద్దు అదుపూ లేకుండా జరుగుతున్న ఈ వ్యవహారంలో కొందరు అధికారుల పాత్ర కూడా ఉందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే చర్ల మండలంలో నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కొరకు సంబంధిత అధికారుల నుండి అనుమతి పొంది ఇసుకను రవాణా చేసుకోవలసి ఉండగా అవేమీ లేకుండా అక్రమ మార్గంలో స్థానిక ట్రాక్టర్ల యజమానులతో డీల్ కుదుర్చుకొని అక్రమంగా ఇసుక రవాణాకు గుత్తేదారు తెరలేపాడు.

# పార్కింగ్ పరేషాన్...!

మున్సిపాలిటీ అధికారులు సెల్లార్ లేకుండా పర్మిషన్ ఎలా ఇస్తున్నారు అనేది ప్రజలందరి ప్రశ్న....? కమర్షియల్ కాంప్లెక్స్ కడుతున్న సమయంలో మున్సిపాలిటీ నుండి నిర్మాణం కోసం అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. సదరు నిర్మాణం దారుణకి మున్సిపాలిటీ సిబ్బంది పార్కింగ్ తప్పనిసరి అని చెప్పవలసిన అవసరం ఉంటుంది కానీ ప్రస్తుతం అది ఎక్కడ కనిపించడం లేదు. ఇష్టారుతిగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వడంతో నిర్మాణదారులు యదేచ్ఛగా నిర్మాణాలు చేసుకుంటున్నారు. జి ప్లస్ టు అని నిర్మాణం చేపట్టి మూడు, నాలుగు అంతస్తుల నిర్మాణాలు చేపడుతూ పార్కింగ్ ప్లేస్ ను గాలికి వదిలేస్తున్నారు. పార్కింగ్ ద్వారా ఆదాయం రాదని భావించి పార్కింగ్ నిర్మాణాలను పూర్తిగా చేపట్టడం లేదు. దీని ద్వారా ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఎదురవుతుంది. తద్వారా కమర్షియల్ కాంప్లెక్స్ ఎదుట రహదారులపై వాహనదారులు ఇష్టా రీతిగా వాహనాలను విడిచిపెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు న్యాయమంటూ పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలు గణేష్ టెంపుల్, పెద్ద బజార్, చిన్న బజార్, ఎంజి రోడ్ లో ఉన్న ఏ భవనానికి పార్కింగ్ లేదంటూ పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఇలాంటి భవనాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసుల ద్వారా పార్కింగ్ సదుపాయాలు కల్పించుకోవాలని సూచించవలసిన అవసరం ఉందంటున్నారు పట్టణ ప్రజలు.

**-రెంటు ఫుల్-పార్కింగ్ నిల్:**

పారిశ్రామికంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బహుళ అంతస్తుల నిర్మాణాలు కో కొల్లలుగా పెరిగిపోతున్నాయి. ధనార్జనే ముఖ్యంగా భవన యజమానులు నిబంధనలకు విరుద్ధంగా సకల సౌకర్యాలు కల్పించకపోగా వ్యాపారస్తుల వద్ద నుండి లక్షల్లో అద్దె వసూలు చేస్తున్నారు. రెండు నుండి పది సంవత్సరాలు లీజు అగ్రిమెంట్ చేసుకుంటూ వస్త్ర వ్యాపారులు, బ్యాంకులు, బార్ షాపులు, వాణిజ్య వ్యాపారుల వద్ద నుండి లక్షల్లో వసూలు చేస్తున్నారు. పెరుగుతున్న మార్కెట్లను దృష్టిలో పెట్టుకొని వ్యాపార సంస్థలు కూడా అంత మొత్తాన్ని చెల్లించడానికి వెనకాడడం లేదు కానీ ప్రధానంగా ఉన్న పార్కింగ్ సమస్యను విస్మరించి లీజు ఎలా తీసుకుంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు. లక్షలు అద్దెలు చెల్లిస్తూ పార్కింగ్ సదుపాయం కల్పించాల్సిన యాజమాన్యాలు సైతం ఏం అవసరం లేదు మేము చూసుకుంటామన్న పరిస్థితి నెలకొంది. కొత్తగూడెంలో ప్రస్తుతం పార్కింగ్ సెల్లార్లు వందలో 10% కమర్షియల్ కాంప్లెక్స్ లో కూడా లేవని దీనిని బట్టి మనం పార్కింగ్ ఇబ్బంది ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు ఇదే అదునుగా వాహనదారులు ఎక్కడపడితే అక్కడ వాహనాలను నిలిపి వెళ్ళిపోతున్నారు. దీని ద్వారా ఇతర వాహనదారులకు, పాదచారులకు, వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు.

**-మల్టీ స్పెషాలిటిలు - నో పార్కింగ్ ఫెసిలిటీ:**

రోజు వందల్లో ఆసుపత్రులకు విచ్చేసిన రోగులకు కూడా నిత్యం పార్కింగ్ కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అత్యవసరమైన అంబులెన్సులను పార్కింగ్ చేసుకోవటానికి కూడా స్థలం లేదంటే నమ్మశక్యం కాదేమో



. గణేష్ టెంపుల్ ప్రాంతంలో మల్టీ స్పెషాలిటీ ల పేరుతో నిత్యం దవాఖానాలను నడుపుతున్న సిబ్బంది కూడా వీటిపై దృష్టి సాధించకపోవడంతో రోగులు అదేవిధంగా రోగి బంధువులు ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని తీసుకువచ్చే సమయంలో ట్రాఫిక్ ని అధిగమించి ఆసుపత్రికి చేరే టైంలో అనేక కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందంటూ పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వేలల్లో, లక్షల్లో రోగుల వద్ద నుండి ఫీజు, ట్రీట్మెంట్ అంటూ డబ్బులు వసూలు చేస్తున్న హాస్పిటల్ యాజమాన్యానికి వీటిపై ఉన్న శ్రద్ధ ఆసుపత్రికి వచ్చే రోగుల వాహనాలు నిలపడానికి పార్కింగ్ ఏర్పాటు
చేయడంపై లేదని కొంతమంది వాపోతున్నారు.

**- పార్కింగ్ సదుపాయం లేని బ్యాంకులు:**

నిత్యం వందల్లో ప్రజలు బ్యాంకు లావాదేవీల కోసం వస్తూ ఉంటారు. గణేష్ టెంపుల్ ఏరియా బ్యాంక్ లకు కెరాఫ్ అడ్రెస్స్ అలాంటి ప్రదేశాల్లో కూడా పార్కింగ్ సదుపాయాలు లేవు బ్యాంకులు తమ ఖాతాదారులకు పార్కింగ్ సదుపాయం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది కానీ వాటిని విస్మరించి తమకు సంబంధం లేనట్టుగా పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. వీటి వలన కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంతాల్లో నుండి బ్యాంకులకు వచ్చే ఖాతాదారులు వాహనాలు నిలపడానికి స్థలం లేక వాహనాలు ఎక్కడ నిలపాలో తెలియక అయోమయంలో పడుతున్నారు. దీనిద్వారా ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు తమ ఖాతాదారులకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని ఖాతాదారులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కొత్తగూడెం పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులకు స్వస్తి పలకాలంటే కమర్షియల్ భవనాలు కలిగిన యజమానులకు, సంస్థలకు, వ్యాపారులకు పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలంటూ ఆదేశాలు ఇవ్వడం ద్వారా ఈ సమస్యను కొంతవరకు అదుపు చేయగలుగుతామని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు

**- మున్సిపల్ కమిషనర్ : టి .శేషాంజన్ స్వామి**



కొత్తగూడెం మున్సిపాలిటీలో పార్కింగ్ వలన ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి పలుమార్లు వ్యాపారస్తులకు ఈ విషయంపై సమావేశాలను ఏర్పాటు చేస్తున్నామని గతంలో రెండుసార్లు వారిని ఈ కార్యక్రమాలకు ఆహ్వానించినట్టు కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ : టి .శేషాంజన్ స్వామి అన్నారు. వ్యాపారస్తులు ఎవరూ రాకపోవడంతో ప్రస్తుతం ఎన్నికల సమయం కావడంతో వాటిని వాయిదా వేశామని తెలిపారు. ఎన్నికల అనంతరం వీటిపై దృష్టి సారిస్తామన్నారు. ట్రాఫిక్ సమస్యను నిర్మూలించాలంటే రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహకరించాలని ఆయన తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ హైదరాబాద్ వారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది అన్నారు. రానున్న రోజుల్లో కొత్తగూడెం రెసిడెన్షియల్ టౌన్ ప్లానింగ్ వచ్చే 25 సంవత్సరాలకు గాను రూపొందిస్తారని ఆయన తెలిపారు. రోడ్డు విస్తరణ, రెసిడెన్షియల్ కాంప్లెక్స్, పార్కింగ్ సెల్లార్లు తదితర మున్సిపాలిటీకి సంబంధించిన విషయాలను అందులో పొందుపరుస్తారని ఆయన అన్నారు.

# ఈ చేరికలు కాంగ్రెస్‌ని గట్టెక్కిస్తాయా....



మరో వారం రోజుల్లో ఎన్నికలు జరుగుతున్న క్రమంలో నూతనంగా కాంగ్రెస్‌లో చేరిన నాయకులు కార్యకర్తలతో కలిసి ఏనాటి నుండో కాంగ్రెస్ జెండా పట్టుకొని తిరుగుతున్న కార్యకర్తలు కలిసి పనిచేయగలరా... అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆశతో పాటు దండిగా డబ్బులు వస్తాయనే ఆలోచనతో భారీ ఎత్తున ఆ పార్టీ నాయకుల అండదండలతో చేరినప్పటికి కొత్తగూడెం నియోజకవర్గం నుండి పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. ఈ విషయం ప్రస్తుత కాంగ్రెస్ నాయకులకు తెలిసినప్పటికి చేరికలపై ఎందుకు దృష్టి పెడుతున్నారో... అర్థంకానీ పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్‌లో చేరేందుకు వివిధ పార్టీల్లో ఉన్న వారు సహజంగానే ఉత్సాహం చూపిస్తుంటారు.. గతంలో అనివార్య కారణాల వలన తమతమ రాజకీయ గాడ్‌ఫాదర్స్‌తో కలిసి కాంగ్రెస్‌లో చేరలేని వారు తాజాగా పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు అనుసరిస్తున్న విధానాలు కూడా కొంతమేరకు కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల్లో పడేసే ప్రమాదం లేకపోలేదు. ఒక మంత్రి కాంగ్రెస్‌లో చేరేందుకు వస్తున్న వారిని సున్నితంగా మందలించడమే కాకుండా తిరస్కరించిన సంఘటనలు కూడా ఉన్నాయి. అయితే ఆ మంత్రి కాదనడంతో వేరే మంత్రి ద్వారా పార్టీలో చేరుతున్నారు. అందరికంటే ముందుకు కొత్తగూడెంకు చెందిన కొంతమంది కౌన్సిలర్లు, నాయకులు నెలరోజుల ముందుగానే పార్టీలో చేరినప్పటికి ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కనిపించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే తనయుడిని ప్రచార కార్యక్రమాల్లో కనిపించకుండా చేయడంతో ఆ లోపం కొట్టొచినట్లు కనిపించింది. అలాంటి పరిస్థితి ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల సమయంలో కనిపించకపోయిన చేరికల కార్యక్రమంతోనే పుణ్యకాలం కాస్తా గడిచిపోతుంది. ఇప్పటికిప్పుడు కాంగ్రెస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు వార్డులు, గ్రామాల్లో ప్రచార కార్యక్రమాల్లో ఎక్కడ కనిపించకపోవడంతో పాత కాంగ్రెస్ నాయకులు ఇదేందిరా... బాబూ అంటూ నెత్తినోరు కొట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయడంలో కూడా అనివార్య కారణాల వలన తప్పిదాలు జరిగాయన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా బలమైన వర్గంగా ఉన్న బీసిలకు ఒక్క స్థానాన్ని కూడా కేటాయించలేదన్న ఆగ్రహంతో బీసీలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని కమ్మ సామాజిక వర్గానికి కేటాయిస్తారన్న భావనలో ఉన్న ఆ సామాజికవర్గం ఎదురుచూసిన విధంగా జరగకపోవడంతో వారు సైతం ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. బలమైన ఓటుబ్యాంకు కలిగిన కమ్మ సామాజిక వర్గానికి చెందిన కొంతమంది నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకున్నప్పటికి కిందిస్థాయిలో ఆ సామాజిక వర్గం ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేసేందుకు మొగ్గు చూపుతారా అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఒక మంత్రి నాంచుడూ.. మరో మంత్రి దూకుడుతో వ్యవహరిస్తున్నందున పార్టీలో చేరికలపై తలో విధానంతో సాగుతున్నారని వ్యాఖ్యనాలు కూడా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా... కొత్త, పాత క్యాడర్ కలిసి ఈ ఎన్నికల్లో పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గట్టెకించే ప్రయత్నాలు జరుగుతాయా లేదా అన్నది వేచి చూడాల్సిందే....

**- మీడియా పట్ల నిర్లక్ష్య వైకరితో మంత్రులు, నేతలు**

ఎన్నికల గడువు దగ్గర పడుతుండటంతో జిల్లాకు చెందిన మంత్రులు కానీ... కాంగ్రెస్ నాయకులు కానీ... ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన స్టాఫర్లు, బ్యూరోలు, మండల రిపోర్టర్లను సైతం కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్య వైకరితో వ్యవహరించడంతో పాత్రికేయులు వార్తల కవరేజ్ విషయంలో నిర్లిప్తగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థితో పాటు మంత్రులు కూడా ఇతర పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలను చేర్చుకోవడంపై ఉన్న దృష్టి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాపై ఎందుకు సారించడం లేదని పాత్రికేయులు రుసరుసలాడుతున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీకి సంబంధించి వార్తల కవరేజ్ విషయంలో కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయులు ఆసక్తి చూపడంలేదు. ఈ విషయంపై మంత్రులు, కాంగ్రెస్ అధినాయకులు పున:సమీక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వ్యాఖ్యనిస్తున్నారు.

# ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు పితృవియోగం

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య గురువారం మధ్యాహ్నం కోయగూడెం గ్రామంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు కోయగూడానికి బయలుదేరివెళ్లి పుల్లయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కోరం పుల్లయ్యకు ఏడుగురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కనకయ్య ఐదో కుమారుడని బంధువులు ద్వారా తెలిసింది. పుల్లయ్య ఇప్పటివరకు ఆరోగ్యంగానే ఉన్నారని, గత కొద్ది రోజులుగా అధికమవుతున్న ఎండలకు అస్వస్థకు గురై మృతి చెందారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు కోయగూడెం గ్రామంలో పుల్లయ్య అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని బంధువులు తెలిపారు.

-పుల్లయ్య మృతి పట్లపలువురి సంతాపం

ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య మృతి పట్ల ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు వారా రవి, అంకెపాక నవీన్ కుమార్, మొగిలి లక్ష్మి, పత్తి స్వప్న, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు, పట్టణ అధ్యక్షులు దొడ్డదానియల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి,




పార్టీ నాయకులు బడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, కావేటి కొమరయ్య, ఊరుగొండ ధనుంజయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ అక్కిరాజు గణేష్, ఐఎన్టీయూసీ మాజీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు కళ్లెం కోటిరెడ్డి, గోచికొండ సత్యనారాయణ, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు గాలి పెల్లి స్వరూప, ప్రధాన కార్యదర్శి మేదరి నిర్మల, చెంచమ్మ, అఖిలభారత మండల పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్ ఎండి ఇబ్రహీం, ఆదివాసి సంఘం జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి పెండేకండ్ల యాకయ్య దొర, ఐఎన్టియుసి ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు జే. వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు గూడ బాబురావు, పోశయ్య, ఇమామ్, సెంట్రల్ కమిటీ కార్యదర్శి కొండూరు చిన్న, ఎండి మహబూబ్, పార్టీ సీనియర్ నాయకులు రామిశెట్టి జగన్నాథం, భోగా నందకిషోర్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఎస్ కే జానీ, జిల్లా శ్రీనివాస్, ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్, ఉపాధ్యక్షులు శనిగారపు రాజేష్, గౌరవ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్, సూర్య టౌన్ రిపోర్టర్ దాస్యం సురేంద్రబాబు, ఇల్లందు మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పొద్దుటూరు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అరవపల్లి రాధాకృష్ణ, హరి హర క్షేత్రం మాజీ చైర్మన్ ఎల్ కృష్ణ, పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి సిరిమల్ల రాజు, పత్తి రంజిత్ ,మొగలి ఈశ్వర్ తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## ట్రాక్టర్ ను ఢీకొట్టిన ట్రావెల్ బస్సు

-ట్రాక్టర్ డ్రైవర్ కు తీవ్రగాయాలు



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)- అతివేగంగా వచ్చిన ట్రావెల్ బస్సు మలుపు తిరుగుతున్న ట్రాక్టర్ ను ఢీకొట్టిన సంఘటన పారిశ్రామిక ప్రాంతమైన సారపాక ప్రధాన సెంటర్లో బుధవారం అర్ధరాత్రి జరిగింది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భద్రాచలం వైపు నుంచి హైదరాబాద్ వెళుతున్న ట్రావెల్ బస్సు సారపాక ప్రధాన కూడలి వద్ద ఎదురుగా వస్తూ మలుపు తిరుగుతున్న ట్రాక్టర్లను బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణీకులకు మాత్రం ఎలాంటి ప్రమాదం జరగలేదు. అయితే ట్రాక్టర్ ముందుభాగంతో పాటు బస్సు ముందు భాగం దెబ్బతింది. గాయపడిన ట్రాక్టర్ డ్రైవర్లను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ వివరాలు మాత్రం తెలియరాలేదు. బూర్గంపాడు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మైనారిటీ బాలుర గురుకుల కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలలో 2024-25విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని భద్రాచలం మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో హెచ్ఈసి , సిఈసి గ్రూపులు ఉన్నాయని, ప్రతీ గ్రూప్ యందు 40 సీట్ల చొప్పున మొత్తం 80 సీట్లు గలవని ఇందులో 51 సీట్లు మైనారిటీ విద్యార్థులకు, 5 సీట్లు క్రిస్టియన్లకు, జైనులు , బౌద్దులు, పార్సీలు, సిక్కులకు ఒక సీటు, ఎస్సి 5, ఎస్టి 3, బిసి10 మరియు ఓసి 2 సీట్లు కలవని తెలిపారు. 2024 మార్చిలో పదవ తరగతి పరీక్షలు రాసి పాసైన విద్యార్థిని



విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్ కు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ పత్రము , జనన ధ్రువీకరణ పత్రం, పదవ తరగతి మార్కుల జాబితా దరఖాస్తుతో పాటు సమర్పించాలని,తెలిపారు. ఈ నెల 03 నుండి 11 వ తారీకులోపు దరఖాస్తులు అప్లై చేసుకోవాలని, నేటి విద్య సంవత్సరం ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 96 శాతం ,సెకండ్ ఇయర్ విద్యార్థులు 95 శాతం, ఉత్తీర్ణతను సాధించారని మంచి నైపుణ్యం గల అధ్యాపకుల సమక్షంలో విద్యార్థులకు వార్షిక పరీక్షల సన్నద్ధతతో పాటు వివిధ పోటీ పరీక్షలకు కూడ శిక్షణనిస్తున్నామని విద్యార్థులు కళాశాల యందు అడ్మిషన్ కొరకు క్రింద ఫోన్ నెంబర్ల ను 9490365635 , 8919588201 , 8897755453 సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# భద్రాచలం లో జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**-నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం..**

**- ఎమ్మెల్యే వెంకట్రావు, గ్రంథాలయ మాజీ చైర్మన్ బొగల శ్రీనివాసరెడ్డి.**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) - త్వరలో జరగనున్న సాధారణ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు,మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాలు శ్రీనివాసరెడ్డి లు భద్రాచలం పట్టణ కేంద్రంలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని ఆకాంక్షిస్తూ గురువారం ఇంటింటికి వెళ్లి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వారు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యం వల్ల భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందని, నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యమవుతుందన్నారు. జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గెలిపించి ప్రజలు అధికారం కట్ట పెట్టారని అలాగే జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి బలరాం



నాయక్ గుర్తు హస్తం గుర్తుపై ఓటేసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఎమ్మెల్యే నిధుల ద్వారా భద్రాచల నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసుకు%శీ% దామని అన్నారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నేను కేంద్ర మంత్రిగా ఉన్న టైం లోనే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుకు సాగిందని, నియోజకవర్గంలోని చుట్టూ చివరి ప్రాంతాలకు రోడ్లు,కాల్వర్టులు, బ్రిడ్జి లు, నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడేటువంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఆ టైంలో చేపట్టడం జరిగిందన్నారు. భద్రాచల నియోజకవర్గంలో పదేళ్లు అభివృద్ధి వెనుకకు పోయిందన్నారు. ఈనెల 13వ తారీకు జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలోటిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెల నరేష్, కాంగ్రెస్ నాయకులు బోలిసెట్టి రంగారావు, అన్నేం రామిరెడ్డి, ఎం ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, షాబీర్ భాష, ఎండి నవాబ్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి, రూపా దేవి,పద్మప్రియ, కట్ట కళ్యాణి, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాండ్ర వినోద్ రోడ్ షోకు పాత పాల్వంచలో ఘన స్వాగతం

**- కొత్తగూడెం పాల్వంచ పట్టణాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తా.**

**-మోడీ నాయకత్వంలో పలు రంగాల్లో దేశం అభివృద్ధి సాధిస్తూ ముందుకు పోతుంది.**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- లోక్ సభకు జరగనున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ తరఫున అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాండ్ర వినోద్ రావు రోడ్ షోకు పాత పాల్వంచ పట్టణంలో ఘన స్వాగతం లభించింది. గురువారం నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ పట్టణ నాయకులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు బిజెపి పట్టణ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆధ్వర్యంలో తాండ్ర వినోద్ కుమార్ రోడ్ షో కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా



వినోద్ రావు విలేకరులతో మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో గత పదివేల కాలంలో దేశం ఒక్కటిగా ప్రపంచ దేశాల్లో కల్లా ఎంతో విజయవంతమైనటువంటి పాత్ర పోషించిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు అలాగే రాష్ట్రానికి ఎన్నో కోట్ల రూపాయలు ఇచ్చేందుకు బిజెపి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ వాటిని తెచ్చుకొని ఖర్చుపెట్టి ఎటువంటి నాయకత్వం రాష్ట్రంలో కొరవడిందని అన్నారు. దేశంలో వేలాది కోట్ల రూపాయలతో అనేక ప్రాంతాలను అభివృద్ధి చేసిన ఘనత బిజెపి ప్రభుత్వాన్నిదని తెలిపారు. ఈనెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్న బిజెపి పార్టీ ఎన్నికల చిహ్నమైన కమలం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి తనను గెలిపిస్తారని, అందుకు ప్రతిఫలంగా తాను ఈ ప్రాంతాన్ని జిల్లాను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తాను పాల్వంచలోనే స్థానికుడిగా ఉన్నానని తనపై నిరాధారమైనటువంటి స్థానికేతడంటూ వార్తలు ప్రచారం చేయటం సిగ్గుచేటని అన్నారు. ఓటర్లందరూ దేశ భవిష్యత్తును జిల్లా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భారతీయ జనతా పార్టీకి ఓటు వేయడం ద్వారా తనను అత్యధిక ఓట్లతో గెలిపించాలని కోరారు.



# ఊకంటి గోపాల్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు





చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడు ఊకంటి గోపాలరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరుపున స్వాగతం తెలిపారు. ఏ కష్టం వచ్చినా వారివెంట తానుంటానని హామీనిచ్చారు. బీజేపీ పార్టీకి, బిఆర్ఎస్‌లు రెండు కలిసి ఆడుతున్న డ్రామా....నామ నాగేశ్వరరావును గెలిపిస్తే కేంద్రంలో మంత్రి పదవి లభ్బిస్తుందని, మొన్న ఖమ్మం సభలో కేసీఆర్ చెప్పిన మాటలు దీన్ని బట్టి చూస్తే బిజెపి పార్టీతో లోపాయకారి ఒప్పందం ఉన్నట్లు తెలుస్తోంది..కాంగ్రెస్ వస్తే నీళ్లు ,కరెంట్



ఉండవు అన్న కేసీఆర్ .మా పార్టీ అధికారంలో వచ్చింది డిసెంబరులో వర్షాలు రావు కేసీఆర్... వచ్చిన వర్షపు నీరును వృధాగా సముద్రంలో కలిపిన చరిత్ర మీది..అక్రమంగా సంపాదించినా డబ్బులని జాతీయ పార్టీ పేరుతో పక్క రాష్ట్రంలో పంచిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అందరి ప్రేమాభిమానాలతో తాను ఈ స్థాయిలో ఉన్నానని, కాంగ్రెస్ పాత కొత్త నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కొత్తగూడెం నియోజకవర్గంలో లక్ష కోట్ల మెజారిటీ సాధించే దిశగా ప్రతిఒక్కరు పని చేయాలని సూచించారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ దేశం కోసం తమ ప్రాణాలను కోల్పోయారని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్దించారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, కోనేరు చిన్ని, తూళ్లూరు బ్రహ్మయ్య, ఎడవల్లి కృష్ణ, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, పెద్దబాబు, తోటా దేవిప్రసన్న, డాక్టర్ శంకర్‌నాయక్, నాగ సీతారాములు, గడిపల్లి కవిత, బిందుచౌహన్, జేవిఎస్‌చౌదరి, మండే వీరహనుమంతరావు, పిడమర్తి రవి, వీరబాబు, దుగ్గరాశి సతీష్, పరమేష్, అనిల్, మండల ఆమని, పిచ్చిరెడ్డి, పరమేష్‌యాదవ్, కనకరాజు, కొంచెం వెంకటేష్, గోరెబాబు, తదితరులు పాల్గొన్నారు...

## అర్ధరాత్రి ఆపేదెవరు....అడిగేదెవరు?

మండల పరిధిలోని తాలిపేరు నది నుండి అక్రమంగా రవాణా చేసిన నాసిరకం ఇసుకను నిర్మాణ పనులకు వాడుతూ నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక ట్రాక్టర్లు రయ్యి రయ్యిమంటూ రోడ్లపై తిరుగుతుంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న పాఠశాల భవంతులలో నాణ్యత ఏమాత్రం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఉన్న ఒక మధ్యవర్తి(బ్రోకర్ ) కనుసన్నల్లోనే ఈ అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు తెలుస్తోంది... ఒక్కో ట్రిప్పుకు రెండు మూడు వందల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం... గిరిజన బాల బాలికల విద్యాభివృద్ధి కోసమై నిర్మిస్తున్న విద్యాలయంలో ఇలాంటి మధ్యవర్తులు కాసులకు కక్కుర్తి పడితే నాణ్యత లోపంతో నిర్మించిన భవంతులు మూన్నాళ్ళ ముచ్చటగానే మిగులుతాయని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే అర్ధరాత్రి జరుగుతున్న ఇసుక తోలకాల్లో స్థానిక అధికారులాది కీలకపాత్ర గా తెలుస్తోంది... అధికారులు అండదండలు అందిస్తున్న కారణంగానే పదుల సంఖ్యలో ట్రాక్టర్లు అర్ధరాత్రి రోడ్లపై రయ్యిరయ్యిమంటూ ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తూంటే అధికారులు తమకేమీ పట్టినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం అర్ధరాత్రి మండల పరిధిలోని గుంపిన గూడెం గ్రామం వద్దగల తాలిపేరు నది నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా అర్ధరాత్రి వేళ ఈ ట్రాక్టర్ల గోల ఏమిటి అని ప్రశ్నిస్తూ విజయ కాలనీ గ్రామస్తులు అడ్డుకున్నారు. మళ్లీ రావద్దని చెప్పి ట్రాక్టర్లను వెనక్కి తిప్పి పంపించారు. అర్ధరాత్రి వేళ అంకమ్మ శివాలు లాగా ఈ ట్రాక్టర్లు విపరీతమైన వేగంతో తిరుగుతుంటే మేము ప్రశాంతంగా నిద్ర పోవద్దా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరిగినా గురువారం ఉదయం నుండి మళ్లీ యధామాములుగా అక్రమ రవాణా జరుగుతున్నా రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని అక్రమ ఇసుక తోలకాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కెసిఆర్ రోడ్ షో ను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

**– సిలివేరీ సత్యనారాయణ**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్ర ఖరరావు రోడ్ షో ను విజయవంతం చేసిన టిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ జిల్లా నాయకులు సిలివెరి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం కొత్తగూడెం నుంచి ఇల్లందు మీదుగా మహబూబాబాద్ లో నిర్వహించిన రోడ్ షో విజయవంతం అయిందని అన్నారు.కెసిఆర్ ని స్వయంగా చూసి ఆయన ఇచ్చే ఉత్తేజిత ప్రసంగాన్ని వినేందుకు ఇల్లందు పట్టణం, మహబూబాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కౌన్సిలర్లు, గులాబీ శ్రేణులు, మహిళలు, యువత, అభిమానులు భారీగా తరలి వచ్చారన్నారు.ఈ రోడ్ షోను విజయవంతం చేసిన వారందరికీ సిలివేరీ కృతజ్ఞతలు తెలిపారు.

## అనాధ శవానికి అంతక్రియలు చేసిన సుదిమల్ల పంచాయతీ సిబ్బంది.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు మండలం వజ్జ వారి గుంపు నివాసి శ్రీను(43) బుధవారం హత్య కాబడ్డాడు. విషయం తెలుసుకున్న సీఐ కరుణాకర్ మృతుడు శ్రీను అడ్రస్ కోసం బంధువుల కోసం గాలించినప్పటికీ వివరాలు తెలియక పోవడంతో అనాధ శవాన్ని సుడిమల్ల పంచాయతీ సిబ్బందికి అప్ప చెప్పారు. దీంతో సుదిమల్ల గ్రామపంచాయతీ సెక్రటరీ అజహర్ పర్యవేక్షణలో గురువారం పంచాయతీ సిబ్బంది మృతుడు శ్రీను మృత దేహాన్ని ఖననం చేశారు.

## రఘు రామ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలి

**–ప్రచారంలో మాధురి రెడ్డి**

అశ్వారావుపేట సూర్య, (మేజరన్యూస్)–తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి ముధరీరెడ్డి రామ సహాయం రఘు రామ రెడ్డి గెలుపు కోసం అశ్వారావుపేట మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని తిరుమలకుంట, మామిళ్లవారిగూడెం, ఆసుపాక గ్రామాలలో గల దేవాలయాలలో ముందుగా రామ సహాయం గెలుపుకోసం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రచారంలో పాల్గొన్న ఆమెకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం పార్టీలు బలపర్చిన కాంగ్రెస పార్టీ ఖమ్మం ఎంపి అభ్యర్దిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే రామ సహాయంను గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని అన్నారు. ఇందుకు ప్రతీ ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నామా నాగేశ్వరరావు రోడ్డు షో జయప్రదం చేయాలి




అశ్వారావుపేట సూర్య, (మేజరన్యూస్)–నేడు నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో జరిగే బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి నామ నాగేశ్వరరావు రోడ్డు షో, కార్నర్ మీటింగ్‌లను జయప్రదం చేయాలని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి కోరారు. గురువారం అశ్వారావుపేట మండల పార్లమెంట్ ఎన్నికల సమన్వయ సమితి సభ్యులు మండల నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం జరిగే రోడ్డు షో , కార్నర్ మీటింగ్‌కు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే నిన్న మన తెలంగాణా రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి వర్యులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు రోడ్డు షో ను ఆపివేయాలని ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఫిర్యాదును తీవ్రంగా ఖండించారు. ఇప్పుడు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి మొన్న పలు సమావేశాలలో కేసీఆర్‌ని తీవ్ర పదజాలంతో విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కమిషన్ వాళ్ళకి కనపడలేదా అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చిట్టూరి ఫణీంద్ర, మండల పార్టీ కార్యదర్శి జుజ్జురాపు వెంకన్న, ప్రకాష్‌రావు, సత్యవరపు సంపూర్ణ, ఎంపిటిసి పండ రాజు, నారం రాజశేఖర్, సంక ప్రసాద్, చిన్నంశెట్టి వేంకట నరసింహం,డాక్టర్‌ప్రసాద్, వగ్గేలా పూజ, చంద్ర మోహన్, రవి,వెంకటేశ్వరరావు, శ్రీరామమూర్తి, చందాలక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ మొండ మార్కెట్ ఇంచార్జిగా దమ్మాలపాటి.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణేష్ గెలుపును కాంక్షిస్తూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక 150వ డివిజన్ మోన్డ మార్కెట్ ఇంచార్జిగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావును నియమించారు.కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అభ్యర్థితో కలిసి ప్రచారం నిర్వహించిన కార్యక్రమంలో దమ్మలపాటి పాల్గొన్నారు.



# ఆదరించండి అభివృద్ధి చేస్తాం

## నగరంలో వినోద రావు సతీమణి వినీల రావు విస్తృత ప్రచారం





**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మంలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని ఖమ్మం అభివృద్ధికి నోచుకోలేదని ఒకసారి బీజేపీకి అవకాశం ఇస్తే ఖమ్మం అభివృద్ధి చేసి చూపిస్తామని బిజెపి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు సతీమణి తాండ్ర వినీల రావు 53వ డివిజన్లో గురువారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఖమ్మంలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని ఒక్కసారి బిజెపికి అవకాశం ఇస్తే ఖమ్మంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని కేంద్రంలో మోడీ సహకారంతో జిల్లా అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కాంగ్రెసు టిఆర్ఎస్ లు జిల్లాకు చేసింది ఏమీ లేదని కేంద్రం ఇప్పటికే అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టి దేశ ప్రజలను అన్ని రంగాల్లో ముందుంచిందన్నారు. తన భర్త వినోద్ రావుకు ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే జిల్లా మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ధనియాకుల వెంకటనారాయణ యాదవ్, మంద సరస్వతి, విజయ రెడ్డి, నాగరాజు, రవీందర్, భద్రం, శ్రీలత,తదితరులు పాల్గొన్నారు





## వినుకొండ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు సూర్య న్యూస్ మే (2) :**
మండల పరిధి తాళ్ళూరువెంకటాపురం గ్రామానికి చెందిన వినుకొండ సురేష్ బాబు (దేవసహాయం) మరియరాణి దంపతుల ప్రథమ కుమార్తె వినుకొండ జనని వివాహ హెూత్సవ వేడుకల్లో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య , ఆయనతో పాటు, ప్రస్తుత జడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, స్థానిక గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు, నర్వనేని పెద్ద అంజయ్య, మర్శకట్ల పెద్ద దర్గయ్య, గ్రామ ప్రజలు నూతన వధువు, జననినీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్ పీ టీ సీ సభ్యులు, కట్టా అజయ్ కుమార్, మర్శకట్ల పెద్ద ధర్గయ్య, వినుకొండ కోటేశ్వరరావు, వినుకొండ రాంబాబు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**వైరాసూర్యమేజర్ న్యూస్:**
తెలంగాణ గురుకుల విద్యాలయం వైరా లో పదో తరగతి ఫలితాల లో పది జీపీఏ సాధించిన తెలంగాణ గురుకుల విద్యాలయం విద్యార్థులను గురువారం జిల్లా కలెక్టర్ వీ పి గౌతమ్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ సంమని నిచ్చినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి రమా. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# ఆర్జేసి విద్యార్థులకు ఎన్ సి సి బిసర్టిఫికేట్ అందజేయత





## అభినందించిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ



**ఖమ్మం సూర్య బ్యూరో:**
మే 13న పార్లమెంట్ ఎన్నికలు , 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగునున్నాయి కావున ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని శ్రీ రక్షా హాస్పిటల్ ఖమ్మం వారు ఓటు వేస్తే ఉచిత వైద్యం అనే ఆఫర్ ద్వారా వినూత్న ప్రయోగం చేసింది . ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలపడానికి , ఓటు మీ వజ్రాయుధమని . ఎన్నికల్లో ఓటింగ్ ను ప్రోత్సహించడానికి ఓటు వేస్తే ఉచిత వైద్యం అని ఆఫర్ ప్రయోగం చేసిందన్నారు . ఓటు వేసిన వారికి రెండు నెలల పాటు శ్రీ రక్షా హాస్పిటల్ లో డాక్టర్ కన్సల్టేషన్ ఉచితమని , మరియు వెట్రీట్ ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచిత తెలిమెడిసిన్ ద్వారా వైద్యం అందించబడునని కావున అందరూ ఓటు హక్కును వినియోగించుకొని ఉచిత వైద్య సేవలు పొందాలని శ్రీ రక్షా హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు , హాస్పిటల్ డాక్టర్లు మానస , షేక్ ఏడుకొండలు , సతీష్ , గార్లపాటి వెంకటేశ్వర్లు , కాశీ విశ్వనాథం , తేజ్ కుమార్ , ఆల్తాఫ్ మరియు వైద్య బృందం వివరించడం జరిగింది .

# డయల్ 100 కు 4,483 కాల్స్

## పోలీసు కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం (సూర్య బ్యూరో) సమాజంలో పెరిగిపోతున్న నేర ప్రవృత్తి నేపథ్యంలో ప్రజల ధన మాన ప్రాణాల రక్షణ ధ్యేయంగా ఏర్పాటైన డయల్ 100 కు గత నెలలో 4,483 కాల్స్ వచ్చాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. వీటిలో 91 ఎఫ్ఐఆర్లు నమోదు అయ్యాయని, హత్యాయత్నం మహిళలపై వేధింపులు, దొంగతనాలు అనుమానాస్పద మరణాలు ఇతర కేసులునమోదు చేసినట్లు తెలిపారు కొంతమంది వ్యక్తులు డయల్ 100 పై అవగాహన లేక ఫేక్ కాల్ చేస్తున్నారని అలా చేయవద్దని అత్యవసర సమీరులు మాత్రమే డెల్ 100కు ఫోన్ చేయాలని తెలిపారు

# మహిళలకు రూ.2500 ఎందుకు ఇవ్వడం లేదు?

### ఎక్కడో వారికి ఓట్లు వేస్తే సమస్యలు తెలియదు

### బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

**ఖమ్మం రూరల్, (మేజర్ న్యూస్)**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళలకు రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని పార్లమెంట్ ఎన్నికలు వచ్చినా ఇంత వరకు ఆ నగదు ఇవ్వలేదని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రశ్నించారు. మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ వస్తుందని ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడారు. మన కోసం.. మన అభివృద్ధి కోసం.. మన భవిష్యత్తు కోసం.. మన ఓటు మన%శీ% వేసుకుందామన్నారు. నాకు ఓటు వేస్తే మోడీకి వేసినట్లే అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో మంచి ఆసుపత్రి, కళాశాల, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తా అన్నారు. గ్రామ స్థాయిలోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ గడ్డ బిడ్డను.. ఇక్కడే పుట్టి పెరిగా అందుకే ఖమ్మం సమగ్ర అభివృద్ధికి కోసం కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. మన సమస్యలు మనకు తెలుస్తాయి.. ఎక్కడి నుంచో వచ్చిన వారికి ఎలా తెలుస్తాయన్నారు. ఓబీసీ నుంచి వచ్చిన ప్రధాన మంత్రి మోడీ రిజర్వేషన్లు తీస్తారనే ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు కోరారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ బిజెపి ధ్యేయమన్నారు. మీలో ఒకడిని.. 16, 18 గంటలు కష్టపడి మీ కోసం పని చేస్తాననీ చెప్పారు. కమలం పువ్వు గుర్తుకే ఓటేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బట్టు నాగరాజు, జనరల్ సెక్రటరీ లంకపల్లి సాగర్, జిల్లా కార్యదర్శి నున్న రవి కిరణ్. ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోటపర్తి సుదర్శన్, పార్టీ జిల్లా కార్యదర్శి నకరికంటి వీరభద్రం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కళ్లెం విజయ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.











## అంబటి వెంకటయ్య కి సంతాపం తెలియజేసిన బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
మండలం నాగులవంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి వెంకటయ్య (93) బుధవారం రాత్రి కన్నుమూశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు అంబటి ఇంటి వద్దకు వచ్చి తన ప్రకాడ సానుభూతిని తెలియజేసి, వారి కుమారులు అంబటి శాంతయ్య ని, కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది. నివాళు లర్పించిన వారిలో చింతకాని మండల బిజెపి యువమోర్చ అధ్యక్షులు కొండా గోపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటేశ్వర్లు నాయుడు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి నాయకుల నివాళులు...**
నాగులవంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు సీనియర్ టీడీపీ నాయకులు అంబటి వెంకటయ్య (93) భౌతిక కాయానికి టీడీపీ పతాకం కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఖమ్మం పార్లమెంట్



నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం చింతకాని ,బోనకల్ మండలం టీడీపీ అధ్యక్షులు నున్నా తాజుద్దీన్ రావుట్ల సత్యనారాయణ గ్రామ టీడీపీ అధ్యక్షులు ఏటుకూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## రఘురాంరెడ్డి ని అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం

### పెనుబల్లి మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

### పాల్గొన్న మట్టా దయానంద్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:**
రంగారావు బంజర్ గ్రామంలో పెనుబల్లి కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరావు అధ్యక్షతన పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డిని ముఖ్యంగా సత్తుపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏకతాటిపై వచ్చి కలిసి కట్టుగా గ్రామ నాయకులు,కార్యకర్తలు ఐక్యమత్యంగా పని చెయ్యాలని అన్నారు. గెలిచిన 3 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం అన్ని పథకాలు ప్రవేశపెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేరుస్తుందని అన్నారు. గ్రామాల్లో అన్ని సమస్యలు పూర్తి స్థాయిలో జిల్లా మంత్రుల సహకారంతో పూర్తి చేసి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో అనంతరం జరగనున్న సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మోగించాలి అని కోరుకుంటున్న అని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలుకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, మేకతోటి కాంతయ్య, పంది వెంకటేశ్వరావు, మాలోతు రాధాకృష్ణ, చీకటి నరసింహారావు, అలుగోజు చిన్నస్వామి, గూడూరు మాధవరెడ్డి, బుక్కా కృష్ణవేణి, ఈడ కమలాకర్రావు, వంగ నిరంజన్ గౌడ్, మిట్టపల్లి కిరణ్ కుమార్, బొర్రా కోటేశ్వరావు, పసుమర్తి విశ్వనాథ్, దొంతు మాధవరావు, వీరబోయిన ప్రకాష్, గోగినేని రమేష్, రాజబోయిన కోటేశ్వరావు, రాజబాబు,కావిటి శీను, కర్రి కమలాకర్, చిలక బత్తుల చెన్నారావు, మల్లెల రాజ, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి జోగ్ రాం నాయక్ కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపించ ప్రార్థన

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
మే 2 ఖమ్మం నగరం ఖమ్మం బంజారా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వతంత్ర అభ్యర్థి బంజారా ముద్దుబిడ్డ తేజావత్ జోగ్ రామ్ నాయక్ ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు సీరియల్ 20 నెంబర్ గుర్తు కుండ గుర్తు పై ఓటు వేసి గెలిపించ ప్రార్థన ఈ కార్యక్రమంలో స్వతంత్ర అభ్యర్థి జోగు రామ్ నాయక్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కార్పొరేట్ శక్తులు ఎవరు గెలిచినా తమ స్వలాభం కోసమే వ్యాపారాలు చేసుకుంటూ ఓటర్లను ప్రజలను పట్టించుకోకుండా నిధులను తీసుకొచ్చి రోడ్లమీద ప్రాజెక్టుల మీద ఖర్చు పెడుతున్నారు తప్ప సంక్షేమ పథకాలు పేదవాడికి అందటం లేదు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదు ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ లు లేవు చదువుకున్న వారికి ఉద్యోగం కల్పించే బాధ్యత ప్రభుత్వాలపై లేదు విద్యా వైద్యం వ్యాపారం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయింది ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ పాఠశాలలు ఎస్సీ ఎస్టీ గురుకులాలకు సరైన భోజన వసతి నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుంది వారి సొంత స్వలాభం కోసమే పనిచేస్తున్న ఈ తరుణంలో నేను తేజావత్ జోగ్ రాం నాయక్ స్వతంత్ర అభ్యర్థినే ఎన్నుకుందాం. బహుభాషా కోవిదులు స్నేహశీలి గిరిజన ముద్దుబిడ్డ పేదింటిలో పుట్టిన ఆణిముత్యం అంబేద్కర్ వాది హైకోర్టు ప్రభుత్వ న్యాయమాది ప్రభుత్వం తరపున పనిచేసిన సీనియర్



న్యాయవాది మన భారతదేశం నుండి ఐక్యరాజ్యసమితిలో ఎన్నికైన సభ్యులు సమాజ సేవలో అనాధ శరణాలయాలు వృద్ధుల ఆశ్రమాలు ఉచిత పాఠశాలలు నడుపుతూ బహుజనుల జీవితాలు బాగుకై ఒక వారిదిగా ప్రజలను చైతన్యం చేయడం కోసం ఖమ్మం పార్లమెంటు బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్న 20వ నెంబర్ లో కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరనీ ప్రార్థన ఈ కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బస్కినాయక్, బానోతు బిచ్చారావు గిరిజన సమాఖ్య కార్యదర్శి, హాళావత్, షిత్లా నాయక్ బంజారా కవి, బానోతు సునీల్ తదితరులు పాల్గొన్నారు

## టియుడబ్ల్యూ (ఐజేయు) కన్వీనర్ గా..తేళ్ల శ్రీనివాసరావు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
టియుడబ్ల్యూ (ఐజేయు) యూనియన్ సింగరేణి మండల కన్వీనర్ గా పాత్రికేయుడు తేళ్ల శ్రీనివాసరావు గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.సింగరేణి మండల కేంద్రంలో గురువారం సంఘం జిల్లా నాయకులు తాతా శ్రీనివాసరావు అధ్యక్షతన సింగరేణి మండల ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో త్వరలో ఖమ్మంలో జరగబోయే రాష్ట్ర మహాసభల గురించి చర్చించారు.ఇందులో భాగంగా సింగరేణి మండలంలో రాష్ట్ర మహాసభల సన్నాహక సమావేశం, సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్చించి కన్వీనర్ గా తేళ్ల శ్రీనివాసరావు ఎన్నుకున్నారు. సందర్భంగా కన్వీనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ త్వరలో మండలంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) సెమినార్ ఉంటుందని, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి విలేకరులు ఈ సెమినార్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు,ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాసరావు,చిన్ని ప్రవీణ్ కుమార్, ముక్కా వెంకటేశ్వర్లు, జంగా నరేష్, కేతిమాళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**
ఏఐటియుసి మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా విద్యాశాఖ ముఖ్య అధికారి సోమశేఖర్ శర్మ ని కలిసి మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనం 2000 రూపాయలు గత 8 నెలలగా బకాయిలు ఉన్నవని వాటిని తక్షణమే చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ,మండల కార్యదర్శి తెలగారపు రామారావు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ నాయకురాలు మట్ట గుంజ సుందరమ్మ, పుట్ట రాఘవమ్మ ,బొమ్మల సుజాత ,కారం నాగలక్ష్మి పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**
ఎన్నికల ప్రచార నిమిత్తం పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తూనే అనారోగ్యానికి గురై ఇబ్బంది పడుతున్న పలువురిని పరామర్శించారు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. రామాలయం వీధి లో నాయకులు టోపీ శ్రీను భార్య మరేశ్వరి అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకొని వారిని పరామర్శించారు.మహాత్మా గాంధీ రోడ్ లో చెన్నూరు సాంబయ్య భార్య రమాదేవి ని కల్పతర్ రోడ్ లో రాగం పుల్లయ్య కుమారుడు రాగం వెంకటేశ్వర రావు ఇరువురు ని కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించారు.ఈ కార్యక్రమం మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, గాదె చెన్నారావు, చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాష , మానుకోట ప్రసాద్ , దూదిపాల రాంబాబు,పట్టణ కౌన్సిలర్స్ , పట్టణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎలక్షన్ లో తెలుగుదేశం పార్టీ ఖమ్మం నగర కమిటీ ఇంతవరకు ఏ పార్టీకి మద్దతు ఇస్తామని ప్రకటించలేదు

### ఖమ్మం నగర అధ్యక్షులు వడ్డెం విజయ్

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



మే 2 ఖమ్మం నగరంలోని 60 డివిజన్లు అధ్యక్షులు కార్యదర్శులు సమావేశమై ఈ పార్లమెంట్ ఎలక్షన్ లో ఏ పార్టీకి మద్దతు తెలపాలో రెండు రోజుల్లో ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు అందరం పార్టీ శ్రేయస్ కోసం ఏ పార్టీకి మద్దతిస్తే మన పార్టీ భవిష్యత్తు తో పాటు మన కార్యకర్తలకు మన నాయకులకు భవిష్యత్తు బాగుండే విధంగా ముందుకు వెళ్దామని వడ్డే%శీ% విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. అప్పటివరకు అన్ని డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలు ఓపికతో సమన్వయం పాటించాలని కోరారు

# పార్లమెంట్ ఎన్నికలపై కాంగ్రెస్ సన్నాహక సమావేశం

## కాంగ్రెస్ పార్టీ ఎంపీఅభ్యర్థి ఆర్ఆర్ ఆర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం సన్నాహ సమావేశంలో పాల్గొన్న మధిర మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా కాంగ్రెస్ అధిష్టానం రంగంలోకి దిగింది. ఈ మేరకు ఖమ్మం పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురామరెడ్డికి పూర్తి మద్దతు ఇవ్వాలని గురువారం మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోట రాంబాబు మధిర నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల కమిటీ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి.... రాహుల్ గాంధీ ప్రధానిగా చూడాలంటే.... రామసహాయం రఘురామి రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలాన్నారు. ఇప్పటివరకు 14 మంది ప్రధాన మంత్రులు చేసిన అప్పు 60 లక్షల కోట్లు అయితే ఇప్పుడొచ్చినటువంటి ప్రధానమంత్రి గ 10 సంవత్సరాలలో 130 లక్షల కోట్ల అప్పు చేశారని ఎద్దేవా చేశారు. బ్లాక్ మనీని బయటకు తెచ్చి 15 లక్షల ఎకౌంట్లో వేస్తా అని నమ్మబలికి మోసం చేశారన్నారు. మన రాష్ట్రం విషయానికొస్తే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మిస్తామన్న హామీలు నెరవేర్చలేదన్నారు. హిందూ ముస్లింలు కలిసి అన్నదమ్ముల్ల జీవిస్తుంటే వారిని విడదీయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. మన రాష్ట్రం సొంత ఖర్చులను తగ్గించుకొని ఆడంబరాలకు దూరంగా ఉంటూ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇప్పటికీ సాధ్యమైనటువంటి హామీలు నెరవేర్చుతూ ఆగస్టు 15 తారీకు లోపు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కూడా రైతులకి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఇంటికి ఒక ఉద్యోగం అన్నది, బీజేపీ పార్టీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాముఅని చెప్పారు, ఈ రెండు జరగలేదు కానీ వంద రోజుల్లో 30,000 ఉద్యోగాలుకాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. కనుక ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న మన అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి ని 3 లక్షలు భారీ మెజారిటీ తో





గెలిపించాలి పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు మొండి తోక సుధాకర్, లక్ష్మారెడ్డి, దేవి శెట్టి రంగారావు, నిడమనూరు వంశీకృష్ణ, చేకూరి నాగార్జున మునుగోటి వెంకటేశ్వరరావు కోఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ మరియు గ్రామ, పట్టణ స్థాయిలో వివిధ హెూదాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఓటు వేస్తే ఉచిత వైద్యం శ్రీ రక్షా హాస్పిటల్ , ఖమ్మం ఆఫర్

**ఖమ్మం (సూర్య బ్యూరో)**

మే 13న పార్లమెంట్ ఎన్నికలు , 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగునున్నాయి కావున ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని శ్రీ రక్షా హాస్పిటల్ ఖమ్మం వారు ఓటు వేస్తే ఉచిత వైద్యం అనే ఆఫర్ ద్వారా వినూత్న ప్రయోగం చేసింది . ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలపడానికి , ఓటు మీ వజ్రాయుధమని . ఎన్నికల్లో ఓటింగ్ ను ప్రోత్సహించడానికి ఓటు వేస్తే ఉచిత వైద్యం అని ఆఫర్ ప్రయోగం చేసిందన్నారు . ఓటు వేసిన వారికి రెండు నెలల పాటు శ్రీ రక్షా హాస్పిటల్ లో డాక్టర్ కన్సల్టేషన్ ఉచితమని , మరియు వెట్రీట్ ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచిత తెలిమెడిసిన్ ద్వారా వైద్యం అందించబడునని కావున అందరూ ఓటు హక్కును వినియోగించుకొని ఉచిత వైద్య సేవలు పొందాలని శ్రీ రక్షా హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు , హాస్పిటల్ డాక్టర్లు మానస , షేక్ ఏడుకొండలు



, సతీష్ , గార్లపాటి వెంకటేశ్వర్లు , కాశీ విశ్వనాథం , తేజ్ కుమార్ , ఆల్తాఫ్ మరియు వైద్య బృందం వివరించడం జరిగింది .

# ఖమ్మం సబ్ డివిజన్ లో సమస్యత్మాక గ్రామాలలో ప్రత్యేక దృష్టి

## ప్రతీ ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు ను వినియోగించుకోండి... ఖమ్మం రూరల్ ఏసీపీ బీ.తిరపతిరెడ్డి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికలలో సమస్యాత్మాక గ్రామాలలో ప్రత్యేక దృష్టి సారించినట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ బీ.తిరపతిరెడ్డి తెలిపారు. నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలించారు. పలు కేసులకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఖమ్మం డివిజన్ లో 21 సమస్మాత్మక గ్రామాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో పోలీస్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు ను వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికల సంఘం పోలింగ్ సమయం ను అదనంగా మరో గంట సాయంత్రం ఆరు గంటలుపోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు.కావున ఓటర్లు గమనించాలని కోరారు. డివిజన్ వ్యాప్తంగా 190 లొకేషన్స్,290 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల వారిగా పోలీసులను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రం రోజున 200 మీటర్ల దూరంలో ఉండాలని సూచించారు.కాదని ముందుకు వస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు చేసుకోవద్దని సూచించారు.ఖమ్మం డివిజన్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఆయన వెంట నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు, ఏఎస్ఐ. కే.కోడెత్రాసు ఉన్నారు.

# కారేపల్లి మోడల్ స్కూల్ టాపర్స్ ప్రజలు అభినందిస్తున్న దృశ్యం

## కారేపల్లి మోడల్ స్కూల్ టాపర్ సుప్రజను అభినందించిన జిల్లా కలెక్టర్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే2)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో సింగరేణి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మోడల్ స్కూల్ లో జూపల్లి సుప్రజ 10.10 పాయింట్లు సాధించడంతో గురువారం కలెక్టర్ తన కార్యాలయం లో జిల్లా కలెక్టర్ గౌతమ్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈఓ శర్మ,మోడల్ స్కూల్ మహమ్మద్ అక్తర్,రాములు, తల్లితండ్రులుహొలయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఎగ్జామ్ కు ఏర్పాట్లు పూర్తి

## ఎగ్జామ్ సెంటర్స్‌ను పరిశీలించిన జిల్లా కోఆర్డినేటర్ ఆర్.పార్వతి రెడ్డి



ఈనెల 5న ఎన్టీఏ ఆధ్వర్యంలో నిర్వహించే నీట్ ఎగ్జామ్ కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నీట్ ఎగ్జామ్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్.పార్వతి రెడ్డి తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 5 పరీక్ష కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గురువారం ఎగ్జామ్ సెంటర్స్ ను ఆమె పరిశీలించారు.జిల్లా వ్యాప్తంగా 3260 మంది స్టూడెంట్స్ పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. నీట్ ఎగ్జామ్ నిబంధనల మేరకు పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

ఇంటింటి ప్రచారంలో భాగంగా ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని పదో వార్డు వెంగళరావు నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. కాలనీవాసులతో ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, చల్లగుళ్ళ నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, టోపీ శ్రీను, విరివాడ నాగభూషణం, పింగుల శామ్యూల్, ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 కుటుంబాలు**

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ సమక్షంలో వెంగళరావు కాలనీ ప్రచార కార్యక్రమంలో భాగంగా కాలనీలోని పది కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.

# నేడు ఖమ్మంలో ఆర్ఆర్ఆర్ రోడ్ షో

## హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి



**ఖమ్మం సూర్య బ్యూరో :**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి ఈనెల మూడవ తేదీన శుక్రవారం ఖమ్మం నగరంలో రోడ్ షో నిర్వహించనున్నారు. ఈ రోడ్ షోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి తదితర ముఖ్యనేతలు పాల్గొంటారు. సాయంత్రం ఐదుగంటలకు మొదలయ్యే ఈరోడ్ షో జెడ్పీసెంటర్ మీదుగా బోనకల్ క్రాస్ రోడ్, ముస్తఫానగర్ నుంచి చర్చికాంపౌండ్ చేరుకుంటుంది. అక్కడ కార్నర్ మీటింగ్ నిర్వహిస్తారు. అనంతరం అక్కడ నుంచి శ్రీనివాసనగర్ అయ్యప్పస్వామి టెంపుల్ మీదుగా బోస్ బొమ్మ సెంటర్, రాజీవ్ చౌక్ నుంచి గాంధీచౌక్ చేరుకుటుంది. అక్కడ కార్నర్ మీటింగ్ నిర్వహిస్తారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## ఈవీఎంల ఫస్ట్ లెవెల్ తనిఖీనీ పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





**ఖమ్మం, (సూర్య బ్యూరో ):**
పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అదనపు ఇవిఎం ల ఫస్ట్ లెవల్ తనిఖీని గురువారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ పరిశీలించారు. నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం, వివిప్యాట్ల గోడౌన్ లో చేపట్టిన అదనపు ఇవిఎం ల ఫస్ట్ లెవల్ తనిఖీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు, నోటా తో కలిపి 36 అవుతున్నారని అన్నారు. ఒక్కో బ్యాలెట్ యూనిట్లో 16 మంది అభ్యర్థులకు అవకాశం ఉన్నందున, ఎన్నికల నిర్వహణకు 3 బ్యాలెట్ యూనిట్ ల అవసరం ఉందన్నారు. ఇందుకై అదనపు ఇవిఎం లను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇవిఎం గోడౌన్ లో ఉన్న వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు చెందిన 252 బ్యాలెట్ యూనిట్లు, 252 కంట్రోల్ యూనిట్లు, అదనంగా కేటాయించిన 2200 బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ తనిఖీలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బుధవారం నుండి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యం సాధనకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలి





**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఎస్ఎస్ సి- 2024 వార్షిక ఫలితాలలో 10 కి 10 జీపీఏ సాధించిన 16 మంది ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులను గురువారం నూతన కలెక్టరేట్ లో విద్యాశాఖచే నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, విద్యార్థులను అభినందించి, శాలువా తో సత్కరించి, జ్ఞాపిక ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లి దండ్రులు ప్రోత్సహించి, వారు ఎంచుకున్న లక్ష్య సాధనకు సహక రించాలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎలా సంసిద్ధమయ్యారు, వారి కుటుంబ నేపథ్యం, వారి భవిష్యత్ ప్రణాళికలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆ లక్ష్యసాధనకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. దీనికోసం విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ తరఫున తగిన మార్గదర్శనం చేయాలని ఆయన తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ సోమశేఖర శర్మ, సిఎంఓ రాజశేఖర్, డిసీఈబి కార్యదర్శి నారాయణ, ఆర్ సి ఓ లు ప్రత్యూష, అంజలి, విద్యాసంస్థల ప్రధానో పాధ్యాయులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.























# ప్రజా సేవే నా లక్ష్యం

**– ఈత మిత్రుల ఆత్మీయ సమ్మేళనంలో రఘురాం రెడ్డి**





ఖమ్మం రూరల్:సూర్య (మేజర్ న్యూస్): ప్రజా సేవ కోసమే ఎంపీ గా పోటీ చేస్తున్నా అని, భారీ మెజారిటీతో గెలిపించాలని సీపీఎం, సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గురువారం పోలేపల్లి లో స్విమ్మర్స్ అసోసియేషన్ సమావేశానికి హాజరై ప్రసంగించారు. తన తండ్రి సురేందర్ రెడ్డి సుధీర్ఘ కాలం కాంగ్రెస్ ప్రజా ప్రతినిధిగా ఉన్నారని తెలిపారు. పూర్తిగా అందుబాటులో ఉండి..జిల్లా మంత్రులు, రాజ్యసభ సభ్యురాలితో కలిసి సుపరిపాలన అందిస్తా అని అన్నారు. ఈ సందర్భంగా ఈత మిత్రులు రఘు రాం రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణ కుమారీ, నగర అధ్యక్షులు మహ్మద్ జావేద్, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు కొప్పుల చంద్ర శేఖర్, లెఫ్ట్ కెనాల్ సిమ్మర్స్ అసోసియేషన్ బాధ్యులు మన్నె నరసింహా రావు, నాగ%శీ%డ్ల నరేందర్, లాయర్ గోవిందరావు, కల్వకుంట్ల గోపాల్ రావు, మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# కంకణబద్ధులై పని చేయాలి

**-ఈ ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నాం**

**-కాంగ్రెస్ మోసంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు**

**-గడప గడప కు వెళ్లి ప్రజలతో మమేకం కావాలి**

**-కార్యకర్తలే కథానాయకులు**

**-ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఖమ్మం టూ టౌన్ ఏరియా కార్యకర్తల సమావేశంలో బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**







**ఖమ్మం, మే 02 : సూర్య (మేజర్ న్యూస్):**

కాంగ్రెస్ మోసం వల్ల ప్రజల్లో మార్పు వచ్చింది.. ప్రతి కార్యకర్త కంకణబద్ధులై గడప గడపకు వెళ్లి తలుపు తట్టి ప్రజలతో ఏకమై మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా. కార్యాలయంలో గురువారం జరిగిన ఖమ్మం టూ టౌన్ ఏరియా పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమయం తక్కువగా ఉన్నందున అందరం కష్టపడి పని చేద్దామని చెప్పారు.జిల్లాలో కేసీఆర్ సభలు సక్సెస్ అయ్యాయని, ప్రజలు ఆలోచనలో పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ చేసిన మోసంపై ప్రజల్లో విస్తృత చర్చ నడుస్తోందని పేర్కొన్నారు.మంచి వాతావరణం ఉందని, బూత్ స్థాయిలో రాత్రి%శీ% బవళ్ళు కష్టపడి పని చేయాలన్నారు. కార్యకర్తలే కదానాయకులని కష్టించి పని చేస్తే టూ టౌన్ లో మంచి మెజార్టీ ఖాయమన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు మంచి మెజార్టీతో గెలవబోతున్నారని చెప్పారు. 13 న జరిగే ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నామని చెప్పారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గ్రహించి, ఆలోచనలో పడ్డారని, వారిని వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో కలిసి ఓట్లు రాబట్టాలని అన్నారు ప్రజలు,కార్యకర్తల వల్లే నాయకులకు పదవులని అన్నారు పార్టీ ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకుని, ప్రజల్లో ఎదగాలన్నారు . రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లను గెలవబోతున్నట్లు పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ సభలకు వచ్చిన జనాన్ని చూసి కాంగ్రెస్ కు వణుకు పుట్టిందన్నారు. అన్ని వర్గాల్లో కాంగ్రెస్ పట్ల తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ప్రతి ఇంటికి వెళ్లి వారిని కదిలించాలని అన్నారు. ప్రజలే అంతిమంగా న్యాయ నిర్ణేతలని, వారితో కలిసి పని చేస్తే నామ మంచి మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా ప్రయోజనాలు నెరవేరాలన్నా నామ నాగేశ్వరరావు గెలుపు తప్పనిసరన్నారు. నామ గెలిస్తే ఇక్కడే ప్రజల మధ్య ఉంటారని, కానీ ఆ పార్టీ అభ్యర్థి ఎక్కడుంటారో తెలియని దుస్థితి నెలకొందన్నారు.ఈసీ ద్వారా కేసీఆర్ కు నోటీస్ ఇప్పించి, కావాలనే ఆయన్ని 48 గంటల పాటు మాట్లాడకుండా నిర్బంధం చేసారని పేర్కొన్నారు. బీసీ కి రెండోసారి రాజ్యసభ ఇచ్చి గౌరవించిన కేసీఆర్ రుణాన్ని బీసీలంతా తీర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం , బుర్రి వెంకట్, పొన్నం వెంకటేశ్వర్లు,వెంకటరమణ , మోతారపు సుధాకర్, దోరేపల్లి శ్వేత, పగడాల శ్రీదేవి ,వినయ్ , పార్థసారధి, తాజుద్దీన్ , పాల్గొన్నారు.

# యశోదా హాస్పిటల్‌లో అరుదైన చికిత్స

**-మలబద్ధకం ప్రాణాంతకం కావొచ్చు - తస్మాత్ జాగ్రత్త**

**-బిమలద్వారం బయటికి చొచ్చుకొచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వృద్ధుడి ప్రాణాలు కాపాడిన**

**-యశోదాఆసుపత్రి వైద్యబృందం**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

యశోద హాస్పిటల్ మలక్ పేట్ హైదరాబాద్ లో అరుదైన చికిత్స చేసినట్లు సర్జికల్ గ్యాస్ట్రోఎంటలాజిస్ట్ డాక్టర్ ఎం . మణి శేఖరన్ తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,తీవ్రమైన,దీర్ఘకాలిక మలబద్ధకం మల ద్వారానికి సంబంధించిన అనేక రకాలైన తీవ్రమైన సమస్యల్ని కలగజేయవచ్చునని,గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ లాంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీయవచ్చునని,తెలిపారు.,కొన్ని పరిస్థితుల్లో కేవలం తీవ్రమైన, దీర్ఘకాలికమైన మలబద్ధకం వల్ల తలెత్తే ప్రాణాంతకమైన అనారోగ్య సమస్యలవల్ల రోగి ప్రాణం పోయే పరిస్థితికూడా తలెత్తవచ్చునని,నడుము, పొత్తి కడుపు, జననాంగం ప్రాంతాల్లో పట్టేసినట్టుగా ఉండడం, నొప్పి కలగడం, మల విసర్జన సమయంలో తీవ్రమైన అసౌకర్యం కలగడం, నొప్పి కలగడం మలబద్ధకం సాధారణమైన లక్షణాలు ఉంటాయని తెలిపారు.దీర్ఘకాలంగా మలబద్దం సమస్యతో బాధపడుతున్నవారిలో 30 నుండి 67 శాతం మందికి మలద్వారం బైటికి చొచ్చుకొస్తుందని ,మల విసర్జన సమయంలో పెద్దప్రేగు టిష్యూ బైటికి చొచ్చుకొచ్చి తిరిగి లోపలికి వెళ్లకుండా అలాగే బైటే ఉండిపోతుందని దీనివల్ల మల విసర్జన మరింత కష్టతరం అవుతుందన్నారు. సకాలంలో సరైన చికిత్స తీసుకోకపోతే బైటికి చొచ్చుకొచ్చిన మలద్వారం టిష్యూ క్షీణించడం, కణజాలం చచ్చుబడిపోవడం, సరైన రక్త ప్రసరణ లేక కుళ్లిపోవడం లాంటి తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి. వైద్య పరిభాషలో దీన్ని గ్యాంగ్రేన్ అంటారని దీనికి అత్యవసర చికిత్స అవసరమని తెలిపారు..మలద్వారం వాచిపోయి విపరీతంగా రక్తస్రావం అవుతూ, మూత్ర విసర్జన పూర్తిగా స్తంభించిపోయిన 60 సంవత్సరాల వృద్ధుడిని అతని బంధువులు హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రికి తీసుకొచ్చారని ఆ రోగి దీర్ఘకాలంగా మలబద్ధకం సమస్యతో బాధపడుతున్నాడని,4 నెలలుగా మలద్వారం బైటికి చొచ్చుకొచ్చి వాచిపోయి రక్తస్రావం అవుతున్న స్థితిలో తను విపరీతంగా బరువు తగ్గిపోయి,ఆసుపత్రికి వచ్చేనాటికి 3 రోజులనుండీ బైటికి చొచ్చుకొచ్చిన మల ద్వారం వల్ల తీవ్రమైన నొప్పిని అనుభవిస్తూ మల విసర్జన చేయలేకపోతున్నాడని ,ప్రేగులో మలం పెద్దఎత్తున పేరుకుపోయి మూత్రాశయాన్ని నొక్కేయడంతో మూత్ర విసర్జన కూడా స్తంభించిపోయిందన్నారు.వైద్య పరీక్షల్లో ఆ రోగికి మలద్వారం తీవ్రస్థాయిలో బైటికి చొచ్చుకొచ్చి వాచినట్టుగా తేలిందని దాదాపు 15 సెంటీమీటర్ల మేర బైటికి చొచ్చుకొచ్చిన మలద్వారం విపరీతంగా వాచిపోయి తీవ్రస్థాయిలో మంటపుడుతూ. మల విసర్జన చేయలేని స్థితిలో లోపల పేగులో పెద్ద ఎత్తున మలం పేరుకుపోవడంవల్ల మూత్రాశయం బాగా ఒత్తుకుపోయి అతనికి మూత్ర విసర్జన కూడా స్తంభించిపోయిందని, అలాంటి స్థితిలో కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ డాక్టర్ ఎమ్. మణిశేఖరన్ ఆధ్వర్యంలోని యశోదా ఆసుపత్రి వైద్య బృందం అత్యవసర శస్త్ర చికిత్స చేసి, బైటికి చొచ్చుకొచ్చిన మల ద్వారాన్ని కత్తిరించి, కుట్లువేసి రోగి ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు.యూరాలజిస్ట్ సిస్టోస్కోపీ చేసి బైటికి చొచ్చుకొచ్చిన మల ద్వారం స్థితిని పరిశీలించి వారం రోజుల తర్వాత ల్యాప్రోస్కోపిక్ విధానంలో మెష్ రెక్టోపెక్సీ చేశారన్నారు.తర్వాత 3 నెలలపాటు రోగిని పరిశీలించిన వైద్యులు తర్వాత థెరిచ్ వైర్ ని తొలగించారని ఆ తర్వాత రోగి ఎలాంటి అనారోగ్యపరమైన సమస్యలూ లేకుండా మల బద్దకం సమస్యనుండి, మూత్ర విసర్జన స్తంభన సమస్యనుండి పూర్తిగా కోలుకున్నట్లు తెలిపారు. నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్నఅద్భుతమైన విజయాలకు, యశోదా ఆసుపత్రి అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు కూడా మరో చక్కటి ఉదాహరణ అని తెలిపారు .హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ చిదుర తెలిపారు. మరిన్ని వివరాలకోసం 9705771230/9949998378 నెంబర్లలో ఎ. వాసుకిరణ్ రెడ్డిని సంప్రదించాలని కోరారు.

# కూసుమంచి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి గండి

**-ప్రసాదరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఎంపిపి బానోత్.శ్రీనివాస్**

**-మండలంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక**







కూసుమంచి సూర్య మేజర్ న్యూస్... పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కూసుమంచి మండలంలో బిఆర్ఎస్ పార్టీ కి భారీ గండి పడింది. కూసుమంచి ఎంపీపీ బానోత్. శ్రీనివాస నాయక్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఖమ్మం ఎన్నికల క్యాంపు కార్యాలయంలో పొంగులేటి. ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఆయన వెంట వైస్ ఎంపిపి కంచర్ల.పద్మావతి కూడా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు బానోత్ రాంకుమార్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చాట్ల.పరుశు రాం,వారితో పాటు మాజీ సర్పంచులు లింగారంతండా మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు,గైగోళ్ళపల్లి సర్పంచ్ ఎం. శ్యాంసుందర్ రెడ్డి,బి.మమత, బాధవత్ బీల్లి,గైగోల్లపల్లి ఎంపిటిసి బదావత్.మంగ్యా, బానోత్. కిషన్ బిఆర్ఎన్ నాయకులు కందిబండ. శ్రీధర్, ఎండి. జహంగీర్ షరీఫ్ తదితరులు గలరు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జుకూరి గోపాలరావు, జొన్నల గడ్డ రవికుమార్, మాజీ ఎంపీటీసీ కొమ్మిరెల్లి లింగారెడ్డి, కంచర్ల నరేందర్ రెడ్డి, కంచర్ల పవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సంఘబత్తుల సేవలు చిరస్మరణీయం...

**-సీ పీ ఐ నేత కె.నారాయణ**



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.... సంగబత్తుల వెంకటరెడ్డి ఆదర్శ కమ్యూనిస్టు అని సీపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ అన్నారు. ఆయన సేవలు పార్టీకి చిరస్మరణీయమని కొనియాడారు.కూసుమంచి మండల పరిధిలోని గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీపీఐ సీనియర్ నాయకులు ఆదివారం వృద్ధాప్యంతో మృతి చెందారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ గురువారం వారి స్వగ్రామానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ కోసం ఆయన చేసిన కృషి అయిన లేదని కొనియాడారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా 16 సంవత్సరాలు జైలు జీవితం గడిపిన పార్టీని వీడలేదని అన్నారు. పేద, గిరిజన, బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడారని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, కూసుమంచి మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, మండల సమితి సభ్యులు సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పాండు రంగ చారి, జిల్లా శంకర్, జిల్లా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ బిజెపి దొందు దొందే

**-ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపు తథ్యం**

**-కార్నర్ మీటింగ్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 పార్లమెంట్ స్థానాల్లో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి గ్రామ సహాయం రఘురాం రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపు తథ్యం అని రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం కార్నర్ మీటింగ్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ మే 13న తెలంగాణ రాష్ట్రంలో జరుగు పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంటు స్థానాల్లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురామిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నాడని ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బిజెపితో జత కలిశారని ఆయన ఆరోపించారు బి ఆర్ ఎస్ బిజెపి పార్టీలు రెండు ఒకటేనని లోపాయి కారి ఒప్పందంతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో లక్షల కోట్ల రూపాయలు ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్నారని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం. ప్రభుత్వ రంగ సంస్థల్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పండుతుందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి రాష్ట్ర కాంగ్రెస్ మహిళా నాయకురాలు రామసహాయం మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జడ్పిటిసి బెల్లం శ్రీను ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను గండ్ర గోపాలరావు ఉన్నం రాజశేఖర్ మద్దినేని మధుసూదన్ పోట్ల కిరణ్ ఉప్పునూతల నాగేశ్వరరావు గుండా రఘురాం రెడ్డి కమటం లక్ష్మణ్ భానోత్ రమేష్ మిరియాల విక్రంరెడ్డి కాంగ్రెస్ యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ సిరి గద్దె ఉపేందర్ పుసులూరి సురేష్ తాటికొండ కిరణ్ కొలిచలం వెంకటేశ్వర్లు గోళ్ళ లింగయ్య చామకూరి శ్రీనివాస్ కాంగ్రెస్ యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్ లాజరస్ దొడ్డ గురవయ్య మెట్టు రవి పోలె పొంగు సంజీవులు శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**-డిసిసిబి డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) కాంగ్రెస్ పార్టీ తో మాత్రమే కురుమ యాదవుల, బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి సాధ్యపడుతుందని, అందుకే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కురుమ యాదవుల సమావేశాలను ఉద్దేశించి డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం నాడు రఘునాథపాలెం, కూసుమంచి మండలాల యాదవ ప్రముఖుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు బడుగు బలహీన వర్గాలు, దళితులు మైనారిటీలు ముఖ్యంగా కురుమ యాదవుల సంక్షేమం అభివృద్ధి జరిగిందంటే కాంగ్రెస్ పార్టీ పరిపాలన కాలంలో జరిగిందని, ఆ తర్వాత మాయమాటలతో నమ్మించి ఓట్లు వేయించుకున్న ప్రభుత్వాలు నమ్మకద్రోహం చేశాయని, ప్రజా సంక్షేమ పరిపాలనను తుంగలో తొక్కి కుటుంబ పాలనతో ఇష్టారీతిన వ్యవహరించి ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని, అప్పుల రాష్ట్రంగా మార్చారని ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ పాలనలో ప్రతి రంగం అభివృద్ధి చెందిందని, కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో జీవితకాలం ప్రజలు మరిచిపోలేని పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, దానిలో భాగంగా కురుమ యాదవులని గుర్తించి, ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్సీడీసీ ద్వారా మన ఖమ్మం జిల్లాకు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గొర్రెలకు మరియు గొర్రెల కాపరులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయం ఎప్పుడో ఖాయమైందని, రికార్డ్ స్థాయిలో మెజారిటీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన బోయిన పాపయ్య మందా నాగేశ్వరరావు, దొంత పైన ఉపేందర్ అంగడాల నరసింహారావు,బట్టు కోటేశ్వరరావు బాతుల సుధాకర్, మంద సురేష్ పురం గోపయ్య, కుర్రి మల్లయ్య కాట్రాల బిక్షం, కుర్రి ఐలేశ్వర్రావ్ అల్లిక రామకృష్ణ,పురం నాగేశ్వరరావు ఎర్రగడ్డ లింగయ్య, పురం రవి లోకేష్ ఇమ్మడి నానయ్య,పురం వెంకటేశ్వర్లు మారుతి రామారావు, మంద గోపి, పురం చంద్రయ్య, భారీ వీరభద్రం ఎర్రబోయిన వీరభద్రం,బాలిని శ్రీశైలం గడ్డం గంగయ్య పల్లెబోయిన శ్రీనివాస్, భారీ సురేష చేబోలు మహేష్, దాసరి రమేష్ కాకర్ల రాంబాబు, ఎర్రబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీ,కేడీల ఇద్దరు ఒకటే...మీ ఆటలు ఇక సాగవు....

## -ఓట్లకోసం రాముడిని రాజకీయలోకి లాగాడు..మంత్రి పొంగులేటి
## -నేను పక్కా లోకల్ - కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే2)మండల కేంద్రంలో ప్రభుత్వం ఏలుతున్న నరేంద్ర మోడీ, రాష్ట్రంలో పదవి పోయిన కేసీఆర్ ల ఆటలు ఇక సాగవని రాష్ట్ర రెవిన్యూ,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కారేపల్లి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఓట్ల కోసం రాముడి సైతం రాజకీయలోకి లాగిన టక్కరి మోడి అని అన్నారు. ఖరీద్కైనా డ్రస్సులతో విదేశాల చుట్టు తిరిగే మోడీ ప్రజల కష్టాలు పక్కనపెట్టి, పబ్బం గడుపుకోవటానికి ప్రజలకు మధ్య చిచ్చులు పెడుతున్నారన్నారు. మోడీ, కేడీ(కేసీఆర్) ఇద్దరు ఒక్కటే అని లక్ష50వేల కోట్లు తెలంగాణ సోమ్మును దోచుకున్న కేసీఆర్ దానిని కాపాడు కోవటానికి మోడీ పంచన చేరాడన్నారు. నమ్మిన పార్టీ మోసం చేస్తే కార్యకర్తలు, అభిమానులు కష్టల్లో ఉన్న తనను కర్ర పట్టి కాపాడారని వారి నమ్మకాన్ని వమ్ముచేయనన్నారు. కార్యకర్తలు కష్ట ఫలితంగా ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులమైనామన్నారు. అగష్టు 15 లోపు రుణమాఫి, రేషన్‌కార్డుల, పింఛన్ ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇస్తామన్నారు. రామసహాయం



రఘురాంరెడ్డిని గెలిపించి రాహుల్‌ని ప్రధానిని చేద్దామన్నారు.

**నేను పక్కా లోకల్**

నేను లోకల్ కాదని ప్రత్యర్థులు ఆరోపణలు చేస్తున్నారని నేను పక్కా లోకల్ అని మా నాన్నది కుసుమంచి మండలం చేగోమ్మ అని,మా అత్తగారి ఊరు తిరుమలాయపాలం ఉందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు నాన్ లోకల్ అని అన్నారు. నన్ను పార్లమెంట్‌కు పంపండి మంత్రులు క్రింద ఉండి అభివృద్ధి చేస్తానన్నారు.

**పోడు, సాగు సమస్యల పరిష్కరించాలి**

వైరా నియోజవర్గంలో పోడు సమస్య, సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని దానిని పరిష్కరించాలని సీపీఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం అన్నారు. వామపక్షాలు, యూపీఏ పాలనలో ఉపాధీ హామీ, సమాచార హక్కు వంటి చట్టాలు తెచ్చి ప్రజారంజక పాలనసాగిందన్నారు.అదే పాలన రావటానికి మంచి సమయం వచ్చిందన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి హస్తం గుర్తుఓటు వేసి కేంద్రంలో ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకుందామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మినారాయణ,ం ాంరెడ్డి గోపాలరెడ్డి, బర్ర రాజశేఖర్, పగడాల మంజుల, తలారి





చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ విజయబాయి,సీపీఎం నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర, సీపీఐ నాయకులు బోళ్లరామస్వామి, టీడీపీ నాయకులు మండెపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీలు..**

కారేపల్లి మండలానికి చెందిన మాణిక్యారం, ఉసిరికాయలపల్లి ఎంపీటీసీలు శివరాత్రి పార్వతిఅచ్చయ్య, మూడు జ్యోతిమోహన్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ పార్టీ కండువా కప్పి అహ్వానించారు.

**పొంగులేటికి బ్రహ్మరధం పట్టిన జనం**

కారేపల్లి మండల పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డికి జనం బ్రహ్మరధం పట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలతోపాటు సీపీఎం, సీపీఐ, టీడీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

# ప్రచార పర్వంలో తాండ్ర కుటుంబం బిజీ బిజీ

## -బీజేపీకి అపూర్వ స్పందన పట్ల సంతృప్తి, -కమలవికాసం ఖాయం: వినోద్ రావు

**ఖమ్మం సూర్య బ్యూరో**

పార్లమెంట్ ఎన్నికల తేదీ దగ్గర పడడంతో బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కుటుంబం బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వివిధ ప్రాంతాల్లో ప్రచారాన్ని ఉధ్ధృతం చేసింది. ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేస్తూవు గెలుపు మీద ధీమాను వెలిబుచ్చారు. బీజేపీ అభ్యర్థి వినోద్ రావు ఉదయం సర్దార్ పటేల్ స్టేడియం లో మార్నింగ్ వాక్ తో గురువారం ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రముఖ వైద్యుడు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు తో కలిసి జాగింగ్ చేస్తూ మాట్లాడారు. స్టేడియం కు వచ్చిన వాకర్స్ ను, క్రీడాకారులను పలకరిస్తూ ప్రచారం సాగించారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో జరిగిన భారీ రోడ్ షో లో వినోద్ రావు పాల్గొని ప్రసంగించారు. దొంగ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు మరోసారి మోసం చేసేందుకు వస్తారని, ఓటర్లు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ గడ్డ బిడ్డగా ఖమ్మం సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమలం పువ్వు గుర్తుకే ఓటేయాలి కోరారు. పొరుగు జిల్లా నుంచి వచ్చిన వ్యక్తికి ఇక్కడి సమస్యలు ఏమి అర్థమవుతాయని కాంగ్రెస్ అభ్యర్థిపై విసుర్లు విసిరారు. డప్పు వాయిద్యాల మధ్య ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాను పుట్టి పెరిగి విద్యాభ్యాసం చేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. స్థానికులు సైతం ఆయనతో ఉన్న అనుబంధాన్ని జ్ఞాపకం తెచ్చుకున్నారు.వినోద్ రావు సతీమణి వినీల రావు ఖమ్మం పట్టణంలో ఇంటింటి ప్రచారం చేసారు. ఖమ్మం అర్బన్ లోని 9 వ డివిజన్లో ఉదయం, 53 వ డివిజన్ లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సాయంత్రం పాల్గొన్నారు. స్వయంగా ఇంటింటికి వెళ్లి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి కరపత్రాలు పంచారు. కళ్లెం విజయా రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, కార్యదర్శి నీలిమ, అర్బన్ అధ్యక్షుడు కొమిలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

"బీజేపీ పట్ల ప్రజలు చూపిస్తున్న ఆదరణ చూస్తే ఉత్సాహం కలుగుతోంది. మహిళలు నన్ను సాదరంగా ఆహ్వానిస్తున్నారు. ఇక్కడ ఈ సారి బీజేపీ ని గెలిపిస్తామని గట్టిగా చెబుతూన్నారు," అని ఆమె చెప్పారు.








వినోద్ రావు గారి పెద్ద కుమారుడు, యావత్ ప్రచార బృందం నాయకుడు తాండ్ర వినీత్ వైరా పట్టణంలో పర్యటించారు. గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించి బీజేపీ కి ఓటు వేసి గెలిపించాలని అర్థించారు. బీజేపీ నాయకులు శ్యామ్ రాథోడ్, కృష రాథోడ్ తదితరులు ఉన్నారు. చిన్న కుమారుడు వినయ్ రావు తన వైరా అసెంబ్లీ సెగ్మెంట్ లోని రెబ్బవరం, కరకగూడెం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.వారితో పాటు కిసాన్ మోర్చా రాష్ట్ర సభ్యుడు చిల్కురి రమేష్, వైరా అసెంబ్లీ కన్వీనర్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. "మేము ప్రచారంలో భాగంగా కలుస్తున్నప్పుడు ప్రజల నుంచి వస్తున్న స్పందన ఆనందం కలిగిస్తోంది. ఈ సారి కూడా మోడీ జీ అధికారంలోకి రావడం అత్యంత అవసరమని వారే అంటున్నారు. అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చిన ప్రజలు ఈ సారి బీజేపీకి పట్టం కట్టాలన్న నిర్ణయానికి వచ్చారు," అని వినీత్, వినయ్ లు అన్నారు.

# రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు రామ సహాయం

## - మాధవరెడ్డి పై సస్పెన్స్ వేటు ఎత్తివేత



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి సూచనల మేరకు రాష్ట్ర మహిళా కాం గ్రెస్ నాయకురాలు రామ సహాయం మాధవి రెడ్డి సస్పెన్షన్ తొలగించిన గౌరవ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖమాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాధవి రెడ్డి కి కాంగ్రెస్ కండువా కప్పి తిరిగి పార్టీ లో కొనసాగుతూ ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి విజయానికి కృషి చెయ్యాలని ఆదేసించారు, తన సస్పెన్షను తొలగించి పార్టీ లో కొనసాగే అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి,కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కి, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి శ్రీమతి రామసహాయం మాధవి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు, శ్రీమతి రేణుకా చౌదరి మరియు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి నాయకత్వం లో ఖమ్మం పార్లిమెంట్ అభ్యర్థి రఘురామ్ రెడ్డి విజయం కొరకు పని చేస్తాను అన్నారు,

# కాంగ్రెస్‌లో భారీచేరికలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



టిఆర్ఎస్ పార్టీ నుండి 20 కుటుంబాలు కాంగ్రెస్ నాయకులు కొండలు, రమణా, రాములు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది.. రాంఖ్యాతండా లో ఎంపీటీసీ వెంకన్న ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ నంద నాయక్ గ 50 కుటుంబాలు టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు మలిదు జగన్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# బలరాం గెలుపు కోసం మిత్రపక్షాల వ్యూహం




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).**

మహబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం గెలుపు కోసం ఇల్లందు మిత్రపక్షాలు వ్యూహంతో అడుగులు వేస్తున్నాయి.ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) కార్యాలయంలో గురువారం సిపిఐ, సిపిఎం,కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీలముఖ్య నాయకులు సమావేశమై బలరాం గెలుపు కై విస్తృత చర్చలు జరిపారు. ఇల్లందు పట్టణంతోపాటు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న చేయబోతున్న సంక్షేమ పథకాల పట్ల అవగాహన కలిగించాలని చర్చించారు. బలరాం గెలుపే పరమావధిగా మరెన్నో ప్రణాళికలు రూపొందించి ఆచరించే దిశగా మిత్రపక్షాలు పూనుకోబోతున్నాయి. జాతీయస్థాయిలో ఇండియా కూటమిగా వున్న మిత్రపక్షాల పార్టీల నాయకులు కార్యకర్తలు కలిసి పనిచేస్తున్న సందర్భంగా ఇల్లందులో కూడా మిత్రపక్ష నాయకులు మండల, గ్రామ శాఖ ల వారిగా కమిటీలు వేసుకొని కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయకున్ని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు దేవరకొండ శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జాఫర్, మాజీ కౌన్సిలర్ భోగనంద కిషోర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు బోళ్ళ సూర్యం, చిల్ల శ్రీనివాస్, కాకాటి భార్గవ్ ఎంపీటీసీ మండల రాము,సిపిఎం మండల పార్టీ కార్యదర్శి అబ్దుల్ నబి, కూకట్ల శంకర్,ఆలేటి కిరణ్, మన్యం మోహన్ రావు, ఇల్లందు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి.



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– గుండాల మండల పరిధిలోని గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గుండాల ఎంపీపీ ముక్తి సత్యం అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా మండలంలోని గిరిజన గ్రామాల్లో తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొందని అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మండలంలో పనిచేసే అధికారులు అంకితభావంతో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను గెలిపించాలి

**–ముఖ్య కార్యకర్తల సమావేశంలో డానియల్, సుదర్శన్ కోరి.**

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు పట్టణంలోని 14,15, 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి లు మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలోని ప్రజలు అత్యధిక మెజార్టీతో మహబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయకున్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలనివారు కోరారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావాలంటే హస్తం గుర్తుకు ఓటేసి బల్ రాముడుని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారులకు వస్తే సామాన్య ప్రజలకు బ్రహ్మరథం పడతారని వారు తెలిపారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర టీపీసీసీ మాజీ కమిటీ మెంబర్ కూరగాయల యాకూబ్ జాని సెట్, గుడివాడ వీరభద్రం, చిల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి అక్కిరాజు గణేష్, ఐ ఎన్ టి యు సి గుర్తింపు యూనియన్ ఉపాధ్యక్షులు జే. వెంకటేశ్వర్లు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుమిత్ కోరి, ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు బత్తుల వెంకటనారాయణ, పట్టణ మాజీ కౌన్సిలర్ కమలకోరి, తుడుం దెబ్బరాష్ట్ర నాయకులు ఈసారి నరసింహారావు చెంచమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి



**–ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య**
**–ఘనంగా కళాశాల వార్షికోత్సవం**




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( స్వయం ప్రతిపత్తి) పాల్వంచ 2023–24 సంవత్సరానికి సంబంధించిన వార్షికోత్సవాన్ని, ఫేర్వెల్ డే ని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య మాట్లాడుతూ కళాశాలకు సంబంధించిన ఈ సంవత్సరపు వార్షిక నివేదికను విద్యార్థులకు వివరించారు. కళాశాల నేక్ అక్రిడేషన్ లో భాగంగా 3.04 స్కోరుతో ఏ గ్రేడింగ్ సాధించిందని దీని ఆధారంగా యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ కళాశాలకు 2024 25 నుండి 10 సంవత్సరాల వరకు అటానమస్ స్టేటస్ ని డిక్లేర్ చేసిందని వివరించారు. స్వయం ప్రతిపత్తి హోదా వలన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచకు మార్కెట్లోని నూతన ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశపెట్టుకొని సదుపాయం ఉంటుందని తద్వారా ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగైతాయని సూచించారు. ఈ నూతన విద్యా సంవత్సరం నుండి నాలుగు కొత్త కోర్సులు మంజూరు అవుతున్నాయని అవి ఆన్లైన్లో అడ్మిషన్ దోస్తు ద్వారా విద్యార్థులు నూతన కోర్సులలో ప్రవేశం పొందే వీలుంటుందని తెలిపారు. స్వయం ప్రతిపత్తి హోదా వలన కళాశాలలో అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉన్నందున పెరుగుతున్న విద్యార్థులకు అనుగుణంగా కళాశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ పై దృష్టి సాధించినట్లు తెలిపారు.కళాశాల విద్యా కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం కళాశాలకు రూ 10 కోట్లతో పీఎం ఉష నిధుల ద్వారా బాలికలకు ప్రత్యేక హాస్టల్ను శాంక్షన్ చేసినట్లు తద్వారా కొత్తగూడెం పరిసర ప్రాంత ప్రభుత్వ కళాశాల లో చదివే విద్యార్థినిలు ఈ సదుపాయాన్ని వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. కళాశాలలో ఈ నిధులతోని అత్యాధునిక హాస్టల్ నిర్మాణంతోపాటు హాస్టల్లో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి సంబంధించిన రిఫరెన్స్ సెల్, జిమ్ ఫెసిలిటీ, మెడికల్ ఫెసిలిటీ, ఇంకా అధునాతనమైన వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తమకు ఈ అవకాశం కల్పించిన కమిషనర్, పీఎం ఉషా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సౌందర్య జోసెఫ్, కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి యాదగిరి, జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేంద్ర సింగ్ , అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ బాల భాస్కర్ , కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో జరగబోయే పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఉన్నత విద్యను అభ్యసించడానికి పీజీ పరీక్షలు రాయడానికి కావలసిన సహాయ సహకారాలను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించిన విద్యార్థులకు తమ తల్లిదండ్రులు ఎర్నం రావేలు ఆదయ్య పేరు మీద గోల్డ్ మెడల్ ఇస్తున్నట్లు ప్రిన్సిపల్ యర్నం చిన్నప్పయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జె అబ్రహం ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానంతరం విద్యార్థులు ఆటపాటలతో సంబరాలు చేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె వనజ, డాక్టర్ పి విజయ్ కుమార్, డాక్టర్ టి అరుణ కుమారి, కుక్కల కార్తీక్, రాంబాబు, శ్రీనివాసరావు, లీలా సౌమ్య, విమల, దీపిక, హారిక తదితరులు పాల్గొన్నారు.

## కోనేరు చిన్ని ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి గురువారం భారీ చేరికలు జరిగాయి. మండలపరిధిలోని పెనగడపకు చెందిన కాంట్రాక్టర్ ముద్దంగుల మేఘనాథం ,మాజీ ఎంపీటీసీ కల్తీ కొండలు ,వెంకటేష్ కానీ మాజీ సర్పంచ్ తాటి సావిత్రి ,మాజీ ఎంపీటీసీ బుడగం మల్లయ్య ,మాజీ వార్డ్ సభ్యులు అల్లి వినయ్ ,మాజీ వార్డు సభ్యులు జలీల్ , కారం సీతారాములు ,చిన్న మహమ్మద్ ,మన్నె భాస్కర్, కాంట్రాక్టర్ పల్లపు శ్రీను, ఆర్ఎంపి డాక్టర్ విజయ భాస్కర్, ఆర్.ఎం.పి నరసింహారావు, టిడిపి నాయకులు ఎస్.కె తాజుద్దీన్, రాస బోయిన జంబులింగం, సయ్యద్ రీషాద్, మైబుఖాన్ పటాన్ , రహీం జానీ ,అస్గర్ , పావురాల రాజేష్ ,కుంచం శ్రీను ,కుంచం కుమారస్వామి, పొనుగోటి బాబు, మన్నె ముత్తయ్య, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో మన పెద్దన్న కోనేరు పూర్ణచందర్రావు , టిపిసిసి కార్యవర్గ సభ్యులు నాగ సీతారాములు, ఆళ్ల మురళి,తదితరులు పాల్గొన్నారు.



# కొత్త్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన వివిధ పార్టీల నాయకులు





పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ కొత్త్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాల్వంచ నుండి వందలాది మంది బిఆర్ఎస్ పార్టీ, కుల సంఘాల, వర్తక సంఘం ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఖమ్మంలోని పొంగులేటి స్వగృహంలో కొత్వాల తోపాటు పాల్వంచ కాంగ్రెస్ పార్టీ భాద్యులు యర్రంశెట్టి ముత్తయ్య, బరిపాటి వాసుదేవరావు, కోండం వెంకన్న, బాలినేని నాగేశ్వరరావుల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్విఆర్ కే ఆచార్యులు, పాల్వంచ ఛాంబర్ అఫ్ కామర్స్ చైర్మన్ పెండ్యాల కృష్ణమూర్తి, ప్రముఖ న్యాయవాది తుమ్మల శివారెడ్డి, ఎంఆర్ పిఎస్ ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య, జర్నలిస్ట్ శనగారం చందర్, మాజీ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు కాపర్తి వెంకటాచారి, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, బార్ల వెంకటరమణ, నాయకులు సందు ప్రభాకర్, సమ్మిడి జనార్దన్ రెడ్డి, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు బాడిశ శంకరరావు, గల్లా శోభన్ బాబు, గంగుల నరేందర్ రెడ్డి, సి హెచ్ జనార్దన్ రెడ్డి, భీంశెట్టి రవి, దాసరి యాకయ్య, కొత్తపల్లి శ్రీను, కటుకూరి వెంకటేశ్వర్లు, కొండేటి లక్ష్మణ్, నందిగామ జయరాజ్, కొత్తపల్లి రవికుమార్, మస్నా శ్రీనివాసరావు, సమ్మిడి జనార్దన్ రెడ్డి, ఎస్ కే ఫయాజ్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాబోలు నాగేశ్వరరావు, సామా వెంకటరెడ్డి, దారా చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ ఆర్ కు ఓటేస్తే రాహుల్ గాంధీకి ఓటేసినట్టే



**–టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

–ఎండలను లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారం



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)– ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు కోసం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం ప్రాజెక్టు, జామ్లా తండా, బేతంపుడి, కోయగూడెం ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతు ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ పాలనలో అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ బడ్జెట్ ను 30 శాతం, వ్యవసాయ సబ్సిడీలను 43 శాతం తగ్గించిందని అన్నారు. ప్రజల నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు కూడా విపరీతంగా పెంచడంతో సామాన్య మానవులు జీవనం సాగించలేని పరిస్థితికి తీసుకుని వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మాత్రం జీఎస్టీ ద్వారా రూ 38 లక్షల కోట్లు అదనపు ఆదాయాన్ని ఖజానాలో నింపుకున్నట్లు వివరించారు. పెట్రోల్, డీజిల్ ధరల పన్నుల రూపంలో రూ 16 లక్షల కోట్లు అదనంగా వసూలు చేశారని అన్నారు. కాంగ్రెస్ న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని, అందుకోసం ఖమ్మం పార్లమెంట్ బరిలో ఉన్న రఘురాంరెడ్డి కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజాత నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపుడి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు. చిన్ని,భాగం.మోహన్ రావు,తోటదేవి ప్రసన్న,డాక్టర్ శంకర్ నాయక్, నాగేంద్ర త్రివేది, మండే వీర హనుమంతరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ అభిద్, తేజావత్ శ్రీనివాస్,ఐఎన్టియూసి నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, స్థానిక నాయకులు,కార్యకర్తలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 4న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రాక

– సభను జయప్రదం చేయండి

–ఐఎన్టియుసి నాయకులు



కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )– ఈనెల 4వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకాశం స్టేడియం లో జరుగు సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని ఐ ఎన్ టి యు సి నాయకులు తెలిపారు. శనివారం ఉదయం “10:00” గం: లకు జరుగు ఈ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ బహిరంగ సభలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ , గృహ నిర్మాణ, సమాచార మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల శాసన సభ్యులు, స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశి వరావు పాల్గొనున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఐఎన్టియుసి నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ త్యాగరాజు,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, సీనియర్ నాయకులు ఆల్బర్ట్, కాలం నాగభూషణం, గుత్తుల సత్యనారాయణ, అభిషేక్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ మహేష్ కుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపతి రావు ఫిట్ కార్యదర్శులు గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష ఈ మోహన్ రెడ్డి, సిహెచ్ సాగర్, పోశం శ్రీనివాస్,ఎస్.లక్ష్మణరావు,విప్లవ రెడ్డి, జల్లి కిరణ్, పి.ఆర్.సి.రెడ్డి,దుర్గ ప్రసాద్, జె .శ్రీనివాస్, సురేంద్ర బాబు, శ్రీనివాస్, సుధాకర్, పరశురాం, నరేష్, రమేష్, రాజశేఖర్, ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు,మిత్రులు,శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ- శ్రమ్ కార్డ్ కార్మికులకు ఆర్థిక భద్రత

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – సంఘటిత కార్మికులకు ఈ శ్రమ కార్డు కలిగిస్తుందని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి భానుమతి అన్నారు, మేడే సందర్భంగా గురువారం కొత్తగూడెం బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అసోసియేషన్ హాల్లో జరిగిన న్యాయచేతన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్థిక భద్రతతో పాటు అసంఘటిత కార్మికులకు ప్రభుత్వ పథకాలను కూడా పొందవచ్చని ఈ శ్రమ కార్డు పొందిన కూలీలు దేశంలో ఎక్కడైనా ఉపాధి పొందటం సులభం అవుతుంది అని తెలిపారు. అసంఘటితక రంగంలో పనిచేసే పదహారు నుంచి 50 సంవత్సరాలు వయస్సు గల ఎవరైనా ఈ కార్డు కోసం నమోదు చేసుకోవచ్చునాని నమోదు పూర్తిగా ఉచితమని తెలిపారు. చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ ఊటుకూరు పురుషోత్తం రావు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించిన రోజే మేడే అని వారికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ , డిఫెన్స్ కౌన్సిల్ ఈ నిరంజన్ రావు, న్యాయవాదులు మెండు రాజమల్లు, నాగ శ్వరవంతి, జ్యోతి, కార్మిక నాయకులు గాజుల రామచందర్ , బండ్ల కృష్ణ,ఎన్ గోవిందా చారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

